# విశాల భారతి

28-12-2025

తెలుగు దినపత్రిక

www.vishalabharati.com
epaper.vishalabharati.com

ఆదివారం, హైదరాబాద్

సంపుటి:3 సంచిక: 358




## ధనిక రాష్ట్రాన్ని దివాలా తీయించారు

పాలేరులో విద్యుత్ సబ్ స్టేషన్‌ను డిప్యూటీ సీఎం భట్టి ప్రారంభించారు

ఈ సందర్భంగా ప్రజల అవసరాలను పెద్ద ఎత్తున తీరుస్తామని స్పష్టం

గత పాలకులు రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చారని విమర్శలు చేశారు

సంక్షేమ పథకాలు అమలు చేయలేకపోయారని ఆరోపించారు

కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమాన్ని ఎక్కడా ఆపలేదని చెప్పారు

డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల పేరుతో ప్రజలను మోసం చేశారని మండిపడ్డారు

02

## కేసీఆర్ కుటుంబం డ్రగ్స్ తీసుకున్నారు

- రాష్ట్రంలో డ్రగ్స్ కేసుల వ్యవహారంపై దుమారం రేగుతోంది
- హీరోయిన్ రకుల్ ప్రీత్ సోదరుడు ఉన్నట్లుగా పోలీసులు తేల్చారు
- ఈ అంశంపై కేంద్ర మంత్రి బండి సంజయ్ స్పందించారు
- ఆకున్ సబర్వాల్ నేతృత్వంలో జరిగిన దర్యాప్తు ఏమైందని ప్రశ్నించారు



02



## కొంచెం పనిచేయండి సీఎం గారూ..!

- జాగృతి జనంబాటలోకవిత నాగర్ కర్నూల్ జిల్లాలో పర్యటించారు
- ఈ సందర్భంగా మీడియా సమావేశంలో ఆమె మాట్లాడారు
- పాలమూరు- రంగారెడ్డిలో సీఎం అవినీతికి పాల్పడుతున్నారన్నారు
- ప్రాజెక్ట్‌కు అనవరంగా వేల కోట్ల ఖర్చు చేస్తున్నారని అరోపించారు
- వరద నీళ్లు ఆపుకుంటా మంటూ ఏపీ నల్లమల్ల సాగర్ కడుతోంది
- దాని ద్వారా తెలంగాణకు అన్యాయం జరుగుతుందని తెలిపారు

03



నిన్నటి వరకు ఒక లెక్క.. ఈ రోజు నుంచి ఒక లెక్క అన్న కేసీఆర్ మీడియా సమావేశం అనంతరం మళ్లీ తిరిగి ఫాంహౌజ్ కే పరిమితమయ్యారు.. కేవలం ప్రెస్ మీట్ లు పెట్టి మాట్లాడటం మాత్రమే కాదు సత్తా ఉంటే అసెంబ్లీ సమావేశాల్లో చర్చకు రా అంటూ కేసీఆర్ కు సీఎం రేవంత్ రెడ్డి సవాల్ విసిరారు.. దీంతో కొద్ది రోజుల్లో జరగబోయే శాసనసభ సమావేశాలకు కేసీఆర్ హాజరవుతారన్న ప్రచారం హాట్‌టాపిక్‌గా మారింది. తెలంగాణ అసెంబ్లీ శీతాకాల సమావేశాలు ఈ నెల 29న ప్రారంభం కానున్నాయి.



# ఈసారైనా బాస్ వస్తారా..?

### కేసీఆర్ అసెంబ్లీ సమావేశాలకు రావాలని సీఎం డిమాండ్

ఈ నెల 29 నుంచి తెలంగాణ అసెంబ్లీ శీతాకాల సమావేశాలు

సీఎం రేవంత్ రెడ్డి అసెంబ్లీకి రావాల్సిందిగా కేసీఆర్‌కు సవాల్

రాజకీయ వర్గాల్లో పెద్ద ఎత్తున చర్చకు దారిని సీఎం సవాల్

కేసీఆర్ అసెంబ్లీకి హాజరవుతారని ఊహాగానాలు

అసెంబ్లీ శీతాకాల సమావేశాలపై తీవ్ర ఉత్కంఠ నెలకొంది

ఇటీవలే పార్టీ నాయకులతో ఫాంహౌస్‌లో కేసీఆర్ సమావేశం

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

ఇటీవల గ్రామపంచాయతీ ఎన్నికల ఫలితాలు, సాగునీటి ప్రాజెక్ట్ లపై అధికార, ప్రతిపక్షాల మధ్య మాటల యుద్ధం నెలకొన్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో ఇప్పుడు జరగనున్న అసెంబ్లీ సమావేశాలు అత్యంత ఉత్కంఠ రేపుతున్నాయి. సాగునీటి ప్రాజెక్ట్ లపై కొన్ని రోజుల క్రితం బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ప్రభుత్వ వైఫల్యాలను ఎత్తిచూపుతూ బహిరంగ వ్యాఖ్యలు చేశారు. మరోపక్క సీఎం రేవంత్ రెడ్డి అసెంబ్లీ సమావేశాలకు రావాల్సిందిగా కేసీఆర్ కు సవాల్ విసిరారు. ఇంతకీ కేసీఆర్ ఈ అసెంబ్లీ సమావేశాలకు హాజరవుతారా? లేదా? అనేది సర్వత్రా చర్చనీయాంశంగా మారింది.. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి పాలైన తర్వాత కేవలం నామమాత్రంగా తొలి బడ్జెట్ సమావేశాల ప్రారంభం రోజున ఒక్కసారి మాత్రమే అసెంబ్లీకి హాజరయ్యారు మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు.. అప్పటి నుంచి ఫాం హౌజ్ కే పరిమితమైన కేసీఆర్ మళ్లీ తిరిగి ప్రత్యక్ష రాజకీయాల్లోకి వస్తున్నారు.. అయితే ఈ నెల 29న నిర్వహించే అసెంబ్లీ సమావేశాలకు హాజరవుతారా? అన్నది ప్రశ్నార్థకంగా మారింది.. అసెంబ్లీ సమావేశాల సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి విసిరిన సవాల్ రాజకీయ వర్గాల్లో పెద్ద ఎత్తున చర్చకు దారితీస్తోంది.. కృష్ణాజలాల విషయంలో ఇటీవల మాజీ సీఎం కేసీఆర్ చేసిన వ్యాఖ్యలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఘాటుగానే స్పందించారు.. ఎలాగైనా కేసీఆర్ ను సభకు రప్పించి పాత ప్రభుత్వం వైఫల్యాలను లేవనెత్తాలని సీఎం రేవంత్ రెడ్డి చూస్తున్నారని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

మిగతా 2లో..



## రైతుబంధు ఎగ్గొట్టిన దొంగ రేవంత్ రెడ్డి

- బీఆర్ఎస్ సర్పంచులు, ఉప సర్పంచుల సన్మాన కార్యక్రమం
- ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కేటీఆర్ హాజరయ్యారు
- కేటీఆర్ ప్రసంగిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వంపై ఘాటైన విమర్శలు చేశారు
- తెలంగాణలో ఇప్పటికే మార్పు మొదలైందని అన్నారు
- కాంగ్రెస్ వైఫల్యాలపై ప్రజలు తిరుగుబాటు చేస్తున్నారని ఆరోపించారు
- గత రెండేళ్లలో రెండుసార్లు రైతుబంధు ఎగ్గొట్టారని పేర్కొన్నారు

03

## ఏ-11గా అల్లు అర్జున్!

- తెలుగు రాష్ట్రాల్లో సంచలనంగా సంధ్య థియేటర్ తొక్కిసలాట కేసు
- తాజాగా ఈ కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది
- ఈ కేసుకు సంబంధించి పోలీసులు చార్జిషట్ దాఖలు చేశారు
- మొత్తం 23 మందిపై అభియోగాలు మోపుతూ చార్జిషీట్
- ఈ చార్జిషీట్‌లో ఏ-11గా సినీ నటుడు అల్లు అర్జున్ పేరు చేర్చారు
- సంధ్య థియేటర్ యాజమాన్యాన్ని ఏ-1గా చేర్చారు



**విశాలభారతి, స్టేట్ బ్యూరో:** తెలుగు రాష్ట్రాల్లోనే సంచలనం సృష్టించిన సంధ్య థియేటర్ వద్ద తొక్కిసలాట కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఈ కేసుకు సంబంధించి పోలీసులు చార్జిషట్ దాఖలు చేశారు. మొత్తం 23 మందిపై అభియోగాలు మోపుతూ చార్జిషీట్ దాఖలు చేశారు .ఈ చార్జిషీట్ లో ఏ 11గా సినీ నటుడు అల్లు అర్జున్ పేరు చేర్చారు.

మిగతా 3లో..

## ఉద్యమానికి పిలుపు

దేశ రాజధాని ఢిల్లీలో కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశం

ఈ సమావేశం అత్యంత కీలకమైన నిర్ణయాలకు వేదికైంది

సీఎం రేవంత్ రెడ్డితో సహా ముఖ్య నేతలు పాల్గొన్నారు

ఉపాధి హామీ పథకం భవిష్యత్తుపై సుదీర్ఘంగా చర్చించారు

బీజేపీ ప్రభుత్వం ఈ పథకాన్ని నిర్వీర్యం చేస్తోందని ఆరోపించారు

జనవరి 5 నుండి ఉపాధి హామీ బచావో ఉద్యమానికి పిలుపు



**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

ఢిల్లీలో జరిగిన కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశం అత్యంత కీలకమైన నిర్ణయాలకు వేదికైంది. ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో సహా ముఖ్య నేతలు పాల్గొన్నారు. ఈ సమావేశంలో ప్రధానంగా మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం భవిష్యత్తుపై సుదీర్ఘంగా చర్చించారు. కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం ఈ పథకాన్ని నిర్వీర్యం చేస్తోందని ఆరోపిస్తూ.. జనవరి 5 నుండి దేశవ్యాప్తంగా 'ఉపాధి హామీ బచావో' ఉద్యమాన్ని ప్రారంభించాలని కాంగ్రెస్ నిర్ణయించినట్లు సీఎం రేవంత్ రెడ్డి ఎక్స్ లో పోస్ట్ చేశారు. గత యూపీఏ ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల్లో ఆకలిని పారద్రోలడానికి.. ప్రతి పౌరుడికి పని హక్కును కల్పించడానికి ఈ ఉపాధి హామీ పథకాన్ని చట్టబద్ధంగా తీసుకువచ్చింది. అయితే.. ప్రస్తుత కేంద్ర ప్రభుత్వం ఈ పథకం పేరును మార్చడం లేదా దాని ప్రాధాన్యతను తగ్గించడం వంటి చర్యలకు పాల్పడుతోందని కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ తీవ్రంగా ఖండించింది. మహాత్మా గాంధీ పేరును ఈ పథకం నుండి తొలగించడం జాతిపితను అవమానించడమేనని రాహుల్ గాంధీ మండిపడ్డారు. కనీసం కేబినెట్‌లో చర్చించకుండా ఇలాంటి నిర్ణయాలు తీసుకోవడం ప్రజాస్వామ్య విరుద్ధమని ఆయన పేర్కొన్నారు. పల్లెల్లో మౌలిక సదుపాయాల కల్పనతో

మిగతా 2లో..

## ఖైరతాబాద్ ఉప ఎన్నిక తప్పదా?

రాష్ట్ర రాజకీయాల్లో ఉపఎన్నికల చర్చలు జోరందుకుంది

ఈ నేపథ్యంలో దానం చేసిన వ్యాఖ్యలు ఆసక్తిని రేకెత్తిస్తున్నాయి

హిమాయత్‌నగర్ కార్యకర్తలతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు

సమావేశంలో తన భవిష్యత్ కార్యాచరణపై స్పష్టతనిచ్చారు

ఉపఎన్నికలకు వెళ్లేందుకు తనకు పూర్తి ధైర్యం ఉందన్నారు

కార్యకర్తల అండతోనే ఆరుసార్లు ఎమ్మెల్యేగా గెలిచానని చెప్పారు



**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

తెలంగాణ రాజకీయాల్లో ఫిరాయింపులు, ఉపఎన్నికల చర్చలు జోరందుకున్న తరుణంలో ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ చేసిన వ్యాఖ్యలు రాజకీయ వర్గాల్లో ఆసక్తిని రేకెత్తిస్తున్నాయి. హిమాయత్‌నగర్ డివిజన్ కార్యకర్తలతో జరిగిన ఆత్మీయ సమావేశంలో ఆయన తన భవిష్యత్ కార్యాచరణపై స్పష్టతనిచ్చారు. రాజీనామా చేసి ఉపఎన్నికలకు వెళ్లేందుకు తనకు పూర్తి ధైర్యం ఉందని.. ఆ బలం తన వెన్నంటి ఉండే

మిగతా 3లో..



## ప్రభుత్వ పాఠశాలకు శాశ్వత భూమి కేటాయించాలి

**డిప్యూటీ మేయర్ వినతి**

**హైదరాబాద్, విశాలభారతి:**

టార్నాకాలోని విజయ డెయిరీ కార్పొరేషన్ ప్రాంగణంలో కొనసాగుతున్న ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల సమస్యపై గ్రేటర్ హైదరాబాద్ నగర డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి, హైదరాబాద్ జిల్లా కలెక్టర్ శ్రీమతి హరీ చందన దాసరి ఐఏఎస్‌ను ఆమె కార్యాలయంలో కలిసి వినతిపత్రం సమర్పించారు. విజయ డెయిరీ కార్పొరేషన్ పాఠశాలకు ఖాళీ చేయాలంటూ నోటీసు జారీ చేయడంతో విద్యార్థులు, తల్లిదండ్రుల్లో ఆందోళన నెలకొందని డిప్యూటీ మేయర్ కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. ఈ పాఠశాల చింతల్ బస్తీ, ఎర్రకుంట, బాబా నగర్, హనుమాన్ నగర్, గోకుల్ నగర్ బస్తీ, ఆర్య వాటిక వంటి పరిసర ప్రాంతాల్లోని ఆర్థికంగా బలహీన వర్గాల పిల్లలకు ఏకైక విద్యా కేంద్రంగా ఉందని తెలిపారు. పాఠశాల భవనం శిథిలావస్థలో ఉండటంతో విద్యార్థుల భద్రతకు ముప్పు ఏర్పడిందని, చిన్న గదులు, మౌలిక వసతుల లేమి, పరిశుభ్రత లోపంతో పాటు పాము ఘటనలు కూడా చోటు చేసుకున్నాయని వివరించారు. ఈ పరిస్థితుల కారణంగా విద్యార్థుల సంఖ్య 450 నుంచి 100కు తగ్గిందని పేర్కొన్నారు. విద్యా సంవత్సరం మధ్యలో పాఠశాల ఖాళీ చేయడం విద్యార్థుల చదువుకు తీవ్ర అంతరాయం కలిగిస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. తక్షణమే ప్రస్తుత భవనానికి గడువు పొడిగించడంతో పాటు, టార్నాకాలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల నిర్మాణానికి శాశ్వత భూమి కేటాయించాలని కలెక్టర్‌ను డిప్యూటీ మేయర్ కోరారు. ఈ విషయంలో సానుకూల నిర్ణయం తీసుకుని విద్యార్థుల భవిష్యత్తును కాపాడాలని విజ్ఞప్తి చేశారు.

# ధనిక రాష్ట్రాన్ని దివాలా తీయించారు

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు రాబోయే రోజుల్లో.. ప్రజల అవసరాలను పెద్ద ఎత్తున తీరుస్తామని స్పష్టం చేశారు. ప్రజల సంపదను ప్రజలకే పంచడం ఈ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, ఒక్క పైసా కూడా దోపిడీదారుల కోసం కాదని స్పష్టమైన హెచ్చరిక ఇచ్చారు. శనివారం పాలేరు నియోజకవర్గం అనంత నగర్‌లో 33/11 కేవీ విద్యుత్ సబ్ స్టేషన్‌ను ప్రారంభించిన అనంతరం, మరో సబ్ స్టేషన్‌కు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డితో కలిసి శంకుస్థాపన చేశారు. అనంతరం నిర్వహించిన భారీ బహిరంగ సభలో ఆయన విస్తృతంగా ప్రసంగించారు. ఈ ప్రభుత్వం ప్రజల ప్రభుత్వం అని, రాష్ట్రంలోని వనరులు, సంపద అన్నీ ప్రజల జీవితాలను మెరుగుపర్చేందుకే వినియోగిస్తామని భట్టి విక్రమార్క అన్నారు. గత పాలకులు రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చి ప్రజలను తాకట్టు పెట్టారని తీవ్ర విమర్శలు చేశారు. ఎనిమిదిన్నర లక్షల కోట్ల అప్పు తెచ్చి కూడా సంక్షేమ పథకాలు అమలు చేయలేకపోయారని, ఆర్థిక వ్యవస్థను పూర్తిగా అల్లకల్లోలం చేశారని ఆరోపించారు. కానీ ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత, కష్టమైన పరిస్థితుల్లోనూ ప్రజా సంక్షేమాన్ని ఎక్కడా ఆపలేదని చెప్పారు. ప్రస్తుతం రాష్ట్రంలోని ప్రతి కుటుంబానికి ఏదో ఒక సంక్షేమ పథకం అందుతోందని భట్టి వివరించారు. ఉచితంగా 200



యూనిట్ల విద్యుత్, తినడానికి సన్నబియ్యం, ఉండడానికి ఐదు లక్షల రూపాయలతో ఇందిరమ్మ ఇల్లు, మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణం, రైతులకు 24 గంటల ఉచిత కరెంటు, ధాన్యానికి మద్దతు ధరతో పాటు క్వింటాలుకు 500 రూపాయల బోనస్, వంద రోజుల ఉపాధి హామీ కూలీ, ఆరోగ్య శ్రీ పరిమితిని 10 లక్షలకు పెంపు వంటి పథకాలు ప్రజల జీవితాల్లో స్పష్టమైన మార్పు తీసుకొస్తున్నాయని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల పథకంపై ప్రత్యేకంగా మాట్లాడిన డిప్యూటీ సీఎం, ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో మొదటి దశలో 3,500 ఇళ్ల చొప్పున నిర్మిస్తున్నామని చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా 22,500 కోట్ల రూపాయల వ్యయంతో నాలుగున్నర లక్షల ఇళ్లు నిర్మాణంలో ఉన్నాయని, వారం వారం ఇందిరమ్మ ఇళ్ల బిల్లులు చెల్లిస్తున్నామని వెల్లడించారు. గతంలో ఇందిరమ్మ ఇళ్లను అవహేళన చేసిన వారు, డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల పేరుతో ప్రజలను మోసం చేశారని కేసీఆర్‌పై తీవ్రంగా మండిపడ్డారు. సోనియా గాంధీ ప్రత్యేక తెలంగాణ ఇచ్చిన ఉద్దేశం ప్రజల వనరులు ప్రజలకే అందాలన్నదేనని భట్టి గుర్తు చేశారు. కానీ గత పాలకులు ఆ ఆలోచనను విస్మరించి రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టారని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాతే నిజమైన ప్రజా సంక్షేమం సాధ్యమైందని, అందుకే ఇటీవల జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో.. 65 నుంచి 70 శాతం వరకు కాంగ్రెస్ మద్దతు ఉన్న అభ్యర్థులే గెలిచారని చెప్పారు. రైతుల సంక్షేమంపై కూడా ఆయన కీలక వ్యాఖ్యలు చేశారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా తెలంగాణలో రైతులకు మద్దతు ధరతో పాటు బోనస్ ఇస్తున్నామని, ఇది కాంగ్రెస్ ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనమని అన్నారు. రూ.96 లక్షల కుటుంబాలకు ప్రతి వ్యక్తికి ఆరు కిలోల చొప్పున సన్నబియ్యం పంపిణీ చేస్తున్నామని, ఇందుకోసం రాష్ట్ర ప్రభుత్వం 13,500 కోట్ల రూపాయలు ఖర్చు చేస్తోందని వివరించారు. మహిళల సంక్షేమం ఈ ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యత అని భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. మహిళలు ఉచితంగా ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణిస్తున్నారని, వారి తరఫున రాష్ట్ర ప్రభుత్వం ప్రతి నెల భారీగా నిధులు చెల్లిస్తోందని తెలిపారు. కోటి మంది మహిళలకు ఇందిరమ్మ చీరలు పంపిణీ చేస్తున్నామని, మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలుగా తొలి ఏడాదిలోనే 26 వేల కోట్ల రూపాయలు అందజేశామని చెప్పారు. పాలేరు నియోజకవర్గంలోనే 65 శాతం కుటుంబాలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందుతోందని తెలిపారు. గత పాలకులు ఆర్థిక వ్యవస్థను నాశనం చేసినా, ప్రజా ప్రభుత్వం ప్రజల సంక్షేమాన్ని ఎక్కడా తగ్గనివ్వదని, రాబోయే రోజుల్లో మరింత పెద్ద స్థాయిలో ప్రజల అవసరాలు తీర్చుతామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ప్రకటించారు.

# ఉద్యమానికి పిలుపు

( మొదటి పేజీ తరువాయి )

పాటు పేదల జీవనోపాధికి ఈ పథకం వెన్నెముకగా ఉంది. దీనిని రద్దు చేయడం లేదా నిధులు తగ్గించడం వల్ల గ్రామీణ ఆర్థిక వ్యవస్థ కుప్పకూలే ప్రమాదం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

జనవరి 5 నుండి ప్రారంభం కానున్న ఈ ఆందోళన కార్యక్రమాలను గ్రామ స్థాయి నుండి దేశ రాజధాని వరకు నిర్వహించాలని కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ తీర్మానించింది. ప్రతి జిల్లా కేంద్రంలో, మండల పరిధిలో ధర్నాలు నిర్వహించి.. ఉపాధి హామీ పథకం ప్రాముఖ్యతను ప్రజలకు వివరించనున్నారు. ఉపాధి హామీ కూలీలను ఈ ఉద్యమంలో భాగస్వాములను చేయడం ద్వారా కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు.

ఈ సమావేశంలో రాజకీయ చర్చలతో పాటు నేతల మధ్య స్నేహపూర్వక వాతావరణం కనిపించింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోనియా గాంధీ , రాహుల్ గాంధీలతో నవ్వుతూ ముచ్చటిస్తున్న ఫోటోలు సామాజిక మాధ్యమాల్లో వైరల్ అయ్యాయి. తెలంగాణలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఈ ఉద్యమాన్ని రాష్ట్రంలో మరింత ఉధృతం చేయాలని భావిస్తోంది. గ్రామీణ ఓటు బ్యాంకును కాపాడుకోవడానికి, కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టడానికి ఈ 'బచావో' ఉద్యమం ఒక సరైన వేదిక అవుతుందని పార్టీ వర్గాలు భావిస్తున్నాయి.



అనంతరం రాహుల్ మీడియాతో మాట్లాడారు. ఉపాధి హామీ పథకానికి గాంధీజీ పేరును తొలగించి జాతిపితను అవమానించారు. కేబినెట్ లో పెట్ట కుండా.. దీనిపై కనీసం చర్చ చేయకుండా పేరు మార్చారు. ఇది ప్రజాస్వామ్యమా? లేక రాచరిక వ్యవస్థా? పెట్టుబడిదారులను కాపాడేందుకు పేదల పొట్ట కొట్టే కుట్రలు చేస్తున్నరు. ఉపాధి హామీ పథకం కేవలం ఒక స్కీమ్ కాదు. అది గ్రామీణ స్వరాజ్యానికి ప్రతీక' అని అన్నారు. ఉపాధి హామీ పథకంలో గాంధీ పేరును తొలగించడం అన్యాయమని ఏఐసీసీ చీఫ్ మల్లికార్జున ఖర్గే అన్నారు. 'వీబీ జీ రామ్ జీ బిల్లుపై రాష్ట్రాలతో కేంద్రం చర్చించలేదు. పదేండ్లుగా పథకానికి నిధులు తగ్గిస్తూ వచ్చారు. గతంలో కేంద్రం 90 శాతం, రాష్ట్రాలు 10 శాతం భారం భరించేవి. ఇకపై కేంద్ర ప్రభుత్వంపై పోరాటం ఆగదు' అని అన్నారు. ఈ సమావేశానికి హాజరైన ఇతర కాంగ్రెస్ ప్రముఖుల్లో హిమాచల్ ప్రదేశ్ సీఎం సుఖ్విందర్ సింగ్ సుఖు, తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, సీనియర్ నేత హరీష్ రావత్, మాజీ విదేశాంగ మంత్రి సల్మాన్ ఖుర్షిద్, కర్ణాటక సీఎం సిద్ధరామయ్య, ఎంపీ శశి థరూర్ ఇతరులు ఉన్నారు. చండీగఢ్ ఎంపీ మనీష్ తివారీ ఈ సమావేశానికి గైర్హాజరు కావడం విశేషం. ఇటీవల బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ ఓటమి, కర్ణాటకలో నాయకత్వ మార్పు ఊహాగానాలు (డిప్యూటీ సీఎం డీకే శివకుమార్‌కు ఆహ్వానం లేకపోవడం), శశి థరూర్ ఇటీవలి కాంగ్రెస్ కార్యక్రమాలకు గైర్హాజరు కావడం వంటి అంశాల నేపథ్యంలో ఈ సమావేశం జరుగుతోంది. అజెండా వివరాలు ఇంకా వెల్లడి కాలేదు. బీజేపీ నుంచి విమర్శలు ఎదురవుతున్న నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ ఈ సమావేశంలో కీలక నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉంది.

# ఈసారైనా బాస్ వస్తారా..?

( మొదటి పేజీ తరువాయి )

కొద్ది రోజుల క్రితం జరిగిన బీఆర్ఎస్ ఎల్పీ మీటింగ్ అనంతరం ఆ పార్టీ అధినేత కేసీఆర్ ఓ ప్రెస్ మీట్ పెట్టి పాలమూరు, రంగారెడ్డి ప్రాజెక్ట్ లపై ప్రభుత్వ వైఫల్యాలను ఎత్తిచూపారు. అయితే ఇదే అంశంపై అసెంబ్లీలో ప్రతిపక్ష నేతలా కూర్చుని మాట్లాడటానికి కేసీఆర్ సిద్ధంగా ఉన్నారా? లేరా? అనే చర్చ జోరుగా సాగుతోంది.. అయితే కేసీఆర్ అసెంబ్లీకి హాజరవుతారని, మునుపటిలా అసెంబ్లీలో ఆయన గొంతు వినిపిస్తారని బీఆర్ఎస్ పార్టీలో ఊహాగానాలు వినిపిస్తున్నాయి. ఆ క్రమంలో తెలంగాణ అసెంబ్లీ శీతాకాల సమావేశాలపై తీవ్ర ఉత్కంఠ నెలకొంది. సుదీర్ఘకాలం తర్వాత యాక్టివ్ అయిన బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఈ అసెంబ్లీ సెషన్స్‌లో పాల్గొంటారన్న ప్రచారం హాట్‌టాపిక్‌గా మారింది. దీనిపై బీఆర్ఎస్ అధికారిక ప్రకటన వెలువడనుందని అంటున్నారు. గెలిచిన కొత్తలో ఒక రోజు బడ్జెట్ సెషన్స్‌లో కనిపించి వెళ్లిపోయిన కేసీఆర్.. ఈ సారి సమావేశాల్లో ఏం మాట్లాడతారనేది ఆసక్తికరంగా మారింది. అసెంబ్లీకి హాజరుకావాలని బీఆర్ఎస్ అధినేత, ప్రతిపక్షనాయకుడు కేసీఆర్ నిర్ణయించినట్లు సమాచారం. ఈ నెల 29న ప్రారంభమయ్యే సమావేశాలకు తాను వస్తానని. అధికార పక్షం ఎలాంటి అజెండాను ఖరారు చేస్తుందో చూసి దాన్ని బట్టి ముందుకు వెళదామని ఆయన పార్టీ నేతలతో పేర్కొన్నట్లు సమాచారం. పార్టీ నాయకులతో కేసీఆర్ తాజాగా ఎర్రవల్లిలోని ఫాంహౌస్‌లో సమావేశమయ్యారు. అసెంబ్లీ సమావేశాల్లో పార్టీ పరంగా అనుసరించే వ్యూహంపై నేతలకు కేసీఆర్ దిశానిర్దేశం చేశారంట. పాలమూరు - రంగారెడ్డి ప్రాజెక్ట్ అంశంపై అటు అసెంబ్లీ సమావేశాల్లో, ఆ తర్వాత క్షేత్రస్థాయిలో బలంగా పోరాటం చేద్దామని ఆయన స్పష్టం చేసినట్లు సమాచారం. కేంద్ర, రాష్ట్రాల వైఖరి కారణంగా తెలంగాణకు అన్యాయం జరుగుతోందని ఆయన ఈ సందర్భంగా ఆందోళన వ్యక్తం చేసినట్లు తెలిసింది. పాలమూరురంగారెడ్డి ప్రాజెక్ట్ అంశంపై అసెంబ్లీ సమావేశాల తర్వాత మహబూబ్‌నగర్ సమీపంలోని మండల కేంద్రంలో భారీ బహిరంగ సభ నిర్వహించాలని నిర్ణయించినట్లు తెలుస్తోంది. అసెంబ్లీ సమావేశాలు 15 రోజులుండేలా అధికారపక్షాన్ని డిమాండ్ చేయాలని సమావేశంలో నిర్ణయించినట్లు పార్టీ వర్గాలు తెలిపాయి. ఈ సమావేశంలో కేసీఆర్ కాంగ్రెస్‌పై దుమ్మెత్తి పోశారంట, కాంగ్రెస్ నాటి నుంచి నేటి వరకు తెలంగాణకు ఎప్పుడూ ద్రోహమే చేస్తుందని, తెలంగాణ కోసం పుట్టిన బీఆర్ఎస్‌కు తప్ప మరే ఇతర పార్టీకి రాష్ట్ర ప్రయోజనాల విషయంలో పట్టింపు ఉండదని వ్యాఖ్యానించారంట.



నీళ్ల ప్రయోజనాల విషయంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఖరిని ఎండగడతామని పార్టీ నేతలను దిశానిర్దేశం చేశారంట, ప్రజల్లోకి వెళ్లి ఉద్యమాలు నిర్మిద్దామని, తెలంగాణకు జరుగుతున్న అన్యాయాన్ని అసెంబ్లీ వేదికగా వివరిద్దామని పేర్కొన్నారంట, నీటి హక్కుల పరిరక్షణకు పాలమూరురంగారెడ్డి ప్రాజెక్టుపై బీఆర్ఎష్ నుంచి పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇచ్చేందుకు పట్టుపడతామని, అధికారపక్షం ఎలా స్పందిస్తుందో చూసి దానికనుగుణంగా ముందుకు వెళదామన్నారంట. ఆ క్రమంలో అసెంబ్లీ సమావేశాల్లో ప్రస్తావించాల్సిన అంశాలపై గులాబీ నేతలు ఒక అజెండా రెడీ చేసుకున్నారు. రాష్ట్రంలో రైతాంగం అనేక సమస్యలు ఎదుర్కొంటుంది. ఎరువులు దొరక్క రైతులు అవస్థల పాలవుతున్నారు. ఈ విషయంలో ప్రభుత్వం ఘోరంగా విఫలమైంది. రైతులకు బోనస్ ఇవ్వట్లేదు. కరెంట్ కూడా సరిగ్గా రావడం లేదు. వీటన్నిటినీ ప్రస్తావిస్తూ రైతాంగ్ సమస్యలపై అసెంబ్లీలో బలంగా పోరాడాలని నిర్ణయించారంట. విద్యార్థులకు ఫీజు రియింబర్స్‌మెంట్ రావడం లేదని, ఉద్యోగులు, రిటైర్డ్ ఉద్యోగులు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని, వీటన్నింటిపై అసెంబ్లీ వేదికగా కాంగ్రెస్‌ను నిలదీయాలని కేసీఆర్ పార్టీ నేతలను ఆదేశించారంట, మరి చూడాలి సుదీర్ఘ కాలం తర్వాత అయినా ప్రధాన ప్రతిపక్ష నేత హోదాలో మాజీ ముఖ్యమంత్రి అసెంబ్లీ మెట్లు ఎక్కుతారో? లేదో?

# కేసీఆర్ కుటుంబం డ్రగ్స్ తీసుకున్నారు

- రాష్ట్రంలో డ్రగ్స్ కేసుల వ్యవహారంపై దుమారం రేగుతోంది
- హీరోయిన్ రకుల్ ప్రీత్ సోదరుడు ఉన్నట్లుగా పోలీసులు తేల్చారు
- ఈ అంశంపై కేంద్ర మంత్రి బండి సంజయ్ స్పందించారు
- ఆకున్ సబర్వాల్ నేతృత్వంలో జరిగిన దర్యాప్తు ఏమైందని ప్రశ్నించారు
- డ్రగ్ డీలర్లకు కేసీఆర్ కుటుంబంతో సంబంధం ఉందని ఆరోపించారు
- కేసీఆర్ కుటుంబ సభ్యులు డ్రగ్స్ తీసుకున్నారని పేర్కొన్నారు

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

తెలంగాణలో డ్రగ్స్ కేసుల వ్యవహారంపై దుమారం రేగుతోంది. తాజాగా హీరోయిన్ రకుల్ ప్రీత్ సోదరుడు అమన్ ప్రీత్ డ్రగ్స్ కేసులో ఉన్నట్లుగా పోలీసులు తేల్చడంతో ఈ అంశంపై కేంద్ర మంత్రి బండి సంజయ్ స్పందించారు. అప్పట్లో ఐపీఎస్ అధికారి ఆకున్ సబర్వాల్ నేతృత్వంలో జరిగిన దర్యాప్తు ఏమైంది, సేకరించిన కీలక ఆధారాలు ఎటు పోయాయని ఆయన ప్రశ్నిస్తూ చేసిన ట్వీట్ వైరల్‌గా మారింది. పోలీసు అధికారి అకున్ సభర్వాల్ బృందం నిందితులను విచారించినప్పుడు, వారు డ్రగ్ డీలర్లను మాజీ ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర్ రావు కుటుంబ సభ్యులతో సంబంధం ఉందని వాంగ్మూలాలు ఇచ్చారని బండి సంజయ్ ఆరోపించారు. కేసీఆర్ కుటుంబ సభ్యులు తమతో డ్రగ్స్ తీసుకున్నారని వారు స్పష్టంగా పేర్కొన్నారు. ఈ ప్రకటనలను ఆడియో, వీడియో ఆధారాలతో పాటు అధికారికంగా రికార్డ్ చేశారని ఆయన తెలిపారు. ఈ వాస్తవాలు బయటపడితే రాజకీయ పరిణామాలు తలెత్తుతాయనే భయంతో, కెసిఆర్ అకస్మాత్తుగా అకున్ సభర్వాల్‌ను అక్కడి నుంచి బదిలీ చేసి కేసును నీరుగార్చారన్నారు. ఆడియో రికార్డింగ్‌లు, వీడియో ఫుటేజ్‌లు, లిఖితపూర్వక ప్రకటనలతో సహా సేకరించిన అన్ని ఆధారాలను, తరువాత ప్రధాన కార్యదర్శిగా పనిచేసిన సోమేశ్ కుమార్ అదుపులోకి తీసుకున్నారని ఆరోపించారు.

ఆ ఆధారాలు ఇప్పుడు ఎక్కడ ఉన్నాయి. దానిని



తదుపరి దర్యాప్తు బృందానికి ఎందుకు అప్పగించలేదు, దానిని కోర్టు ముందు ఎందుకు హాజరుపరచలేదని బండి సంజయ్ ప్రశ్నించారు. సోమేశ్ కుమార్‌ను వెంటనే కస్టడీలోకి తీసుకుని ప్రశ్నించాలని డిమాండ్ చేశారు. అప్పుడే ఈ డ్రగ్స్ కేసు వెనుక ఉన్న నిజం బయటపడుతుంది. కాంగ్రెస్ ప్రభుత్వం పండుగలు , నూతన సంవత్సర వేడుకల సమయంలో మాత్రమే డ్రగ్స్‌పై వ్యవహరిస్తుందా మాదకద్రవ్యాలపై తీవ్రమైన, నిరంతర పోరాటం ఇలాగే ఉంటుందా ఈగల్ బృందానికి దర్యాప్తు చేయడానికి సరైన అధికారం ఉందా సమర్థులైన అధికారులు ఉన్నప్పటికీ, కొంతమంది డబ్బు కోసం మాదకద్రవ్యాల వ్యాపారులతో రాజీ పడ్డారని నాకు విశ్వసనీయ సమాచారం ఉంది. ఈ మోసాలకు ఎవరు జవాబుదారీ చెప్పాలన్నారు. ఇటీవలి ఈగల్ దాడులలో, పదే పదే మాదకద్రవ్యాల కొనుగోలుదారులను ఎందుకు చర్యలు తీసుకోలేదు, రాష్ట్ర ప్రభుత్వం నిజంగా మాదకద్రవ్యాలను నిర్మూలించాలనుకుంటే, అకున్ సభర్వాల్ వంటి సమర్థులైన అధికారులకు దర్యాప్తును పునరుద్ధరించాలి, కేసును దాని తార్కిక ముగింపుకు తీసుకెళ్లాలన్నారు. టోకెన్ కేసులు, అప్పుడప్పుడు జరిగే కఠిన చర్యలు తెలంగాణలో మాదకద్రవ్యాలను నిర్మూలించ వచ్చన్నారు . బండి సంజయ్ అప్పటి కేసును తెరపైకి తీసుకు రావడం హాట్ టాపిక్ గా మారింది.

హైదరాబాద్ నగరంలో డ్రగ్స్ మాఫియా మరోసారి తెరపైకి రావడం తీవ్ర చర్చకు దారి తీసింది. మాసబ్ ట్యాంక్ పరిధిలో చోటుచేసుకున్న తాజా డ్రగ్స్ కేసులో విదేశీ మత్తుమందుల సరఫరా వ్యవహారం వెలుగులోకి వచ్చింది. డ్రగ్స్ రహిత తెలంగాణ లక్ష్యంగా పోలీసులు చేపడుతున్న చర్యల మధ్యలోనే, కొకైన్, ఎండిఎంఏ వంటి ఖరీదైన డ్రగ్స్ స్వాధీనం కావడం ఆందోళన కలిగిస్తోంది. మాసబ్‌ట్యాంక్ పోలీసులు, తెలంగాణ 'ఈగల్ టీం' సంయుక్తంగా నిర్వహించిన దాడుల్లో ఈ మత్తుమందుల నెట్ వర్క్‌ను ఛేదించినట్లు అధికారులు తెలిపారు. ఈ కేసులో ట్రూప్ బజార్‌కు చెందిన వ్యాపారవేత్తలు నితిన్ సింఘానియా, శ్రనిక్ సింఘ్వీని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. విచారణలో వీరి వద్ద నుంచి 43 గ్రాముల కొకైన్‌తో పాటు ఎండిఎంఏ డ్రగ్స్‌ను స్వాధీనం చేసుకున్నారు. పోలీసుల విచారణలో వీరికి నలుగురు రెగ్యులర్ కస్టమర్లు ఉన్నట్లు గుర్తించారు. అందులో ఒకరు సినీ పరిశ్రమకు సంబంధించిన వ్యక్తిగా తేలడం సంచలనంగా మారింది. పోలీసుల సమాచారం ప్రకారం, ఆ కస్టమర్లలో ప్రముఖ హీరోయిన్ రకుల్ ప్రీత్ సింగ్ సోదరుడు అమన్ ప్రీత్ సింగ్ పేరు బయటకు వచ్చింది.

నిందిత వ్యాపారవేత్తల నుంచి అమన్ ప్రీత్ సింగ్ తరచుగా డ్రగ్స్ కొనుగోలు చేసినట్లు పోలీసుల ప్రాథమిక విచారణలో వెల్లడైనట్టు సమాచారం. ఈ వ్యవహారం వెలుగుచూడటంతో ప్రస్తుతం ఆయన పరారీలో ఉన్నట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో మాసబ్ ట్యాంక్ పోలీసులు, ఈగల్ టీం ప్రత్యేక బృందాలుగా విడిపోయి పలు ప్రాంతాల్లో గాలింపు చర్యలు చేపట్టాయి. కేసు తీవ్రత దృష్ట్యా విచారణను మరింత విస్తృతంగా చేపడుతున్నట్లు అధికారులు తెలిపారు. టాలీవుడ్‌లో గతంలోనూ డ్రగ్స్ వ్యవహారాలు సంచలనం రేపిన సందర్భాలు ఉన్నాయి. పలువురు సెలబ్రిటీల పేర్లు అప్పట్లో విచారణల్లో వినిపించగా ఇప్పుడు మరోసారి ఒక స్టార్ హీరోయిన్ కుటుంబానికి సంబంధించిన పేరు బయటకు రావడం సినీ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. ఈ కేసులో ఇంకా ఎంతమంది ప్రమేయం ఉందన్న దానిపై పోలీసులు లోతైన దర్యాప్తు చేస్తున్నారు. ఇదిలా ఉండగా, రకుల్ ప్రీత్ సింగ్ సోదరుడు అమన్ ప్రీత్ సింగ్ గతంలో కూడా డ్రగ్స్ కేసులో అరెస్టైనట్టు సమాచారం. గత సంవత్సరం సైబరాబాద్ పోలీసుల పరిధిలో జరిగిన డ్రగ్స్ దాడుల్లో ఆయన పట్టుబడినట్లు అప్పట్లో వార్తలు వచ్చాయి. ఆ కేసులో బెయిల్‌పై బయటకు వచ్చిన ఆయనపై మళ్లీ ఇప్పుడు ఆరోపణలు రావడం మరింత తీవ్ర చర్చకు దారి తీసింది. తాజా కేసులో పూర్తి నిజాలు విచారణ అనంతరం బయటపడతాయని పోలీసులు స్పష్టం చేస్తున్నారు.

## బొక్క కోసం కుక్కలా ఎదురుచూసే పరిస్థితి నీది

- మా పార్టీ నాయకుల గురించి మాట్లాడే అర్హత నీకు లేదు
- మాజీ సర్పంచ్ బచ్చల భారతి

**మణుగూరు, విశాలభారతి:**

బొక్క కోసం కుక్కలా ఎదురుచూస్తూ మండల అధ్యక్ష పదవి కోసం అర్హత లేని స్టేట్మెంట్లు ఇస్తున్న నవీన్ తన స్థాయిని గుర్తించాలని తెలుగుదేశం పార్టీ నాయకురాలు, మాజీ సర్పంచ్ బచ్చల భారతి పేర్కొన్నారు. శనివారం నాడు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీపై ఎమ్మెల్యే తీరుకు నిరసనగా రాష్ట్ర నాయకులు వట్టం నారాయణ దొర స్టేట్మెంట్ ఇస్తే అర్హత లేని నవీన్ విషయం తెలియకుండా ఖండిస్తున్నానంటూ ఇచ్చిన ప్రకటనలు హాస్యాస్పదంగా ఉన్నాయన్నారు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో పినపాక నియోజకవర్గం లో టిడిపి దమ్మేంటో తెలుసు కాబట్టి ఆనాడు మీ ఎమ్మెల్యే మా కార్యాలయానికి వచ్చి మా మద్దతు కావాలని కోరడం వల్లే కాంగ్రెస్ పార్టీని గెలిపించేందుకు తామంతా కృషి చేశాం. రాష్ట్రవ్యాప్తంగా టిడిపి మద్దతుతోనే కాంగ్రెస్ పార్టీ విజయం సాధించిందని స్వయాన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించారు. అది తెలుసుకోకుండా అర్హత లేని నవీన్ అడ్డగోలు మాటలు మాట్లాడడం తగ్గించుకుంటే మంచిది అడ్డగోలుగా మాట్లాడితే నాలుక చీరేస్తాం జాగ్రత్త అని హెచ్చరించారు. మా నాయకుడు వట్టం నారాయణ మాట్లాడిన దాంట్లో ఏదైనా తప్పు ఉంటే ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు స్పందించాలి కానీ మండల అధ్యక్ష పదవి కోసం కక్కుర్తి పడే నువ్వు మా గురించి మాట్లాడితే తగిన బుద్ధి చెబుతాం అని తెలిపారు. మా మద్దతు కోరి పాయం మా కార్యాలయం కి వచ్చిన రోజు నువ్వు ఎక్కడ ఉన్నావో ఒకసారి పరిశీలించుకో, మీకు అంత దమ్మే ఉంటే ఆరోజు గతిలేక మా దగ్గరకు ఎందుకు వచ్చారో మీ నాయకుల్ని అడిగి తెలుసుకో, పదేళ్లు సర్పంచ్ గా ఉండి సమితి సింగారం పంచాయతీని పట్టించుకోలేదని విమర్శిస్తున్న మీరు మా కుటుంబాన్ని పొంగులేటి దగ్గరికి తీసుకువెళ్లి నా గురించి, 10 ఏళ్ల నా పాలన గురించి గొప్పగా వివరించిన రోజున ఈ జ్ఞానం ఏమైంది. ఇచ్చిన మాటను నిలబెట్టుకోలేక దాన్ని సమర్థించుకునేందుకు ఈరోజు మీరు మాట్లాడుతున్నది పాలు తాగి రొమ్ము గుద్దిన తీరుగా ఉందన్నారు. స్థాయిని మరిచి గిరిజనులను చిన్నచూపు చూస్తూ తప్పుడు మాటలు మాట్లాడితే తాటతీస్తామని అన్నారు. మాకు మద్దతు ఇచ్చిన నాయకులు కూడా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులే అని తెలుసుకో. ఇచ్చిన మాట నిలబెట్టుకోలేని మీ పార్టీ నాయకులు మాట మీద నిలబడే ఆ నాయకుల గురించి మాట్లాడడం చూస్తే దయ్యాలు వేదాలు వల్లించినట్లుగా ఉంది. ఇప్పటికైనా నీ అర్హత స్థాయి గుర్తుంచుకుంటే మంచిదని హెచ్చరించారు.




# ఏ-11గా అల్లు అర్జున్!

( మొదటిపేజీ తరువాయి )

సంధ్య థియేటర్ యాజమాన్యాన్ని ఏ1గా చేర్చారు. ముగ్గురు మేనేజర్లు, 8 మంది బౌన్సర్లను సైతం చార్జిషీట్‌లో చేర్చారు. అంతేకాదు నలుగురు ప్రత్యక్ష సాక్షులను కూడా పోలీసులు ఛార్జ్‌షీట్‌లో చేర్చారు.

2024 డిసెంబర్ 4న రాత్రి 9.30 గంటల సమయంలో పుష్ప2 బెనిఫిట్ షో కోసం చిత్ర కథానాయకుడు అల్లు అర్జున్‌తో పాటు బృందం హైదరాబాద్ ఆర్టీసీ క్రాస్‌రోడ్స్‌లోని సంధ్య థియేటర్ వద్దకు వచ్చారు. దీంతో అల్లు అర్జున్‌ను చూసేందుకు అభిమానులు ఎగబడ్డారు.భారీగా అభిమానులు తరలిరావడంతో తొక్కిసలాట జరిగింది. ఈ క్రమంలో వారిని నిలువరించేందుకు పోలీసులు లాఠీఛార్జి చేయాల్సిన పరిస్థితి ఏర్పడినప్పటికీ తొక్కిసలాట జరిగింది. ఈ సందర్భంగా రేవతి(35) అనే మహిళతోపాటు ఆమె కుమారుడు శ్రీతేజ(9) కింద పడిపోయి జనం కాళ్ల మధ్య నలిగిపోయారు. వారిద్దరూ తీవ్ర గాయాలతో స్పృహ తప్పారు.వెంటనే పోలీసులు వారిని పక్కకు తీసుకెళ్లి సీపీఆర్ చేశారు. అనంతరం హుటాహుటిన ఆర్టీసీ క్రాస్‌రోడ్స్‌లోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ తల్లి రేవతి మృతి చెందగా కుమారుడి పరిస్థితి విషమంగా ఉండటంతో అప్పటికప్పుడు నిమ్స్‌కు తరలించారు.

ఇకపోతే తొక్కిసలాట జరిగి ఏడాది కావస్తున్నా అప్పటి నుంచి నేటి వరకు శ్రీతేజ్‌కు వైద్యులు చికిత్స అందిస్తున్నారు. అయితే శ్రీతేజ్ నెమ్మదిగా కోలుకుంటున్నట్లు అటు వైద్యులు ఇటు కుటుంబ సభ్యులు





తెలియజేశారు. అయితే శ్రీతేజ్ చికిత్స నిమిత్తం అదనపు ఖర్చులు అవుతున్నాయని సహకరించాలని తండ్రి భాస్కర్ తెలంగాణ ఫిల్మ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ దిల్ రాజు కలిసి అభ్యర్థించారు. రీహాబిలిటేషన్ సెంటర్‌లో శ్రీతేజ్ ట్రీట్మెంట్ తీసుకుంటున్నాడని అయితే అన్ని ఖర్చులు కలిపి నెలకు రూ.1.50 లక్షలు అవుతుందని ఇప్పటికే శ్రీతేజ్ తండ్రి భాస్కర్ వెల్లడించారు. అల్లు అర్జున్ డిపాజిట్ చేసిన రూ.2 కోట్ల నుంచి వస్తున్న వడ్డీ డబ్బులతో ట్రీట్మెంట్ అందిస్తున్నట్లు తెలిపారు. అయితే శ్రీతేజ్ ఆరోగ్యంగా కోలుకోవటానికి కావాల్సిన అదనపు సహాయం కోసం నిర్మాత దిల్ రాజును కోరారు.

సంధ్య థియేటర్ వద్ద జరిగిన ప్రమాదంలో శ్రీతేజ్ గాయపడి ఆసుపత్రిలో చేరాడని... ప్రస్తుతం కోలుకుంటున్నాడని భాస్కర్ వెల్లడించారు. ప్రమాదం జరిగిన రెండో రోజు నుంచి అల్లు అర్జున్, బన్నీవాసులు తమకు ఆర్థికంగా సహాయం అందిస్తున్నారని భాస్కర్ వెల్లడించారు. అలాగే రూ.2 కోట్లు అల్లు అర్జున్ డిపాజిట్ చేశారని దానిపై వచ్చే వడ్డీలో నెలకు రూ.75 వేలు భాస్కర్ కుటుంబ ఖర్చులకు, శ్రీతేజ్ ఆసుపత్రి బిల్లులకు వినియోగిస్తున్నామని తెలిపారు. అయితే ఆస్పత్రి ఖర్చులకు సరిపోవడం లేదు అని రూ.1.50 లక్షలు అవుతుంది అని శ్రీతేజ్ తండ్రి భాస్కర్ చెప్పుకొచ్చారు. అదనపు సాయం కావాలని తెలంగాణ ఫిల్మ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ దిల్ రాజును కలిసినట్లు తెలిపారు.

ప్రస్తుతం శ్రీతేజ్ కోలుకుంటున్నాడని.. ఆసుపత్రి ఖర్చుల కోసం అల్లు అర్జున్, అల్లు అరవింద్ ఇప్పటికే రూ.75 లక్షలు చెల్లించారని తెలంగాణ ఫిల్మ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ దిల్ రాజు తెలిపారు. ఇప్పుడు భాస్కర్ అదనపు సహాయం కోరుతున్నారని ....ఈ విషయాన్ని అల్లు అర్జున్ దృష్టికి తీసుకువెళతానని దిల్ రాజు చెప్పుకొచ్చారు. శ్రీతేజ్‌కు అవసరమైతే ఏడాది పాటు రిహాబిలిటేషన్ సదుపాయం అందించడానికి సిద్ధంగా ఉన్నామని దిల్ రాజు వెల్లడించారు.

శ్రీతేజ్ ఆరోగ్య పరిస్థితి బాగుంది అని ఇటీవలే నిర్మాత బన్నీ వాసు చెప్పుకొచ్చారు.దిల్ రాజు సహా ఇతర సినీ పెద్దలు ఎప్పటికప్పుడు ఈ పరిస్థితిని పర్యవేక్షిస్తున్నారని...రెండు వైపుల నుంచి ఏ సమస్య వచ్చినా మాట్లాడుకుని ముందుకు వెళుతున్నామని బన్నీ వాసు చెప్పుకొచ్చారు. సాయంపై బాధిత కుటుంబం సంతృప్తిగా ఉందా లేదా అంటే తాము కొన్ని మార్గదర్శకాలను అనుసరిస్తున్నామని చెప్పుకొచ్చారు. ఫండ్‌ను ఏం చేయాలి, ఎక్కడ ఉంచాలి, ఆసుపత్రికి ఎంత చెల్లించాలి, వారి కుటుంబానికి నెలవారీ ఎంత వెళ్లాలనే అంశాలపై ఆలోచన చేస్తున్నట్లు నిర్మాత బన్నీ వాసు స్పష్టం చేశారు. శ్రీతేజ్ కుటుంబానికి ఇంకా ఏమైనా కావాలంటే పెద్దమనుషులతో వచ్చి మాట్లాడవచ్చని సూచించారు. తమ వైపు ఏవైనా దిద్దుబాటు చర్యలు అవసరమైతే అందుకు తాము సిద్ధంగానే ఉన్నామని... ఈ విషయాలు చర్చించేందుకు పెద్దలు ఉన్నారని, వాళ్లు చూసుకుంటారని నిర్మాత బన్నీ వాసు స్పష్టం చేశారు.

# రైతుబంధు ఎగ్గొట్టిన దొంగ రేవంత్ రెడ్డి

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

'దొంగ మాటలు, అబద్ధాలు చెప్పి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చింది. అన్ని వర్గాలకు అన్ని రకాల హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత మోసం చేసింది. సోనియా, ప్రియాంక, రాహుల్ గాంధీలపై, దేవుళ్లపై ఒట్లు పెట్టి మరీ రేవంత్ రెడ్డి ప్రజలను మోసం చేశారు' మాజీ మంత్రి కేటీఆర్ ఆరోపించారు. 'కేసీఆర్ కాలు బయట పెట్టగానే కొన్ని జంతువులు మొరుగుతున్నాయి. ఒక్క మీడియా సమావేశానికే వణికిపోతున్నారు. అడ్డగోలుగా మాట్లాడుతున్న రేవంత్ రెడ్డిని అన్ని భాషల్లో తిట్టగలిగే శక్తి నాకు ఉన్నది. అవసరమైతే గిరిజన భాష నేర్చుకొని మరీ బుద్ధి చెప్పగలిగే శక్తి మాకు ఉంది. కానీ ముఖ్యమంత్రి అనే పదవికి గౌరవం ఇచ్చి ఓపిక పడుతున్నాం' అని కేటీఆర్ తెలిపారు.



తెలంగాణలో ఇప్పటికే మార్పు మొదలైందని, కాంగ్రెస్ పార్టీ వైఫల్యాలపై రాష్ట్రవ్యాప్తంగా ప్రజలు తిరుగుబాటు చేస్తున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతుబంధు పథకాన్ని అమలు చేయకుండా రైతులను మోసం చేశారని,గత రెండేళ్లలో రెండుసార్లు రైతుబంధు ఎగ్గొట్టిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని దుయ్యబట్టారు. మహబూబాబాద్ జిల్లాలో నూతనంగా ఎన్నికైన సర్పంచులు, ఉప సర్పంచుల సన్మాన కార్యక్రమం కార్యక్రమానికి కేటీఆర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా కేటీఆర్ ప్రసంగిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వంపై ఘాటైన విమర్శలు చేశారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ హయాంలో రైతన్నలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా 11 సార్లు రైతుబంధు నిధులను, సుమారు 72 వేల కోట్ల రూపాయలను నేరుగా రైతుల ఖాతాల్లో జమ చేశామని ఆయన గుర్తు చేశారు. అబద్ధపు హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్, ఇప్పుడు దేవుళ్ల పైన, సోనియా గాంధీ వంటి నాయకుల పైన ఒట్లు పెట్టి ప్రజలను వంచించిందని కేటీఆర్ మండిపడ్డారు. కేసీఆర్ రాజకీయంగా మళ్ళీ యాక్టివ్ అవ్వగానే అధికార పార్టీ నేతలు వణికిపోతున్నారని, ఒక ప్రెస్ మీట్‌కే ప్రభుత్వం భయపడుతోందని కేటీఆర్ ఎద్దేవా చేశారు. సీఎం రేవంత్ రెడ్డి భాషను ప్రస్తావిస్తూ, తెలంగాణ తెచ్చిన నాయకుడిపై అడ్డగోలుగా మాట్లాడటం సరికాదని హితవు కేటీఆర్ పలికారు. తనకు తెలుగు, హిందీ, ఇంగ్లీష్ భాషలతో పాటు అవసరమైతే గిరిజన భాష నేర్చుకుని మరీ బదులిచ్చే శక్తి ఉందని, కేవలం ముఖ్యమంత్రి పదవికి ఇచ్చే గౌరవంతోనే ఓపిక పడుతున్నామని స్పష్టం చేశారు. తన విద్యాభ్యాసం గురించి మాట్లాడే రేవంత్ రెడ్డి, భీమవరం నుంచి అల్లుడిని తెచ్చుకున్నప్పుడు అది తప్పు కాదా అని ప్రశ్నించారు. తాము సంస్కారంతో మెలుగుతున్నామని, అందుకే రేవంత్ రెడ్డి కుటుంబ సభ్యుల గురించి మాట్లాడటం లేదని పేర్కొన్నారు. ప్రస్తుత ప్రభుత్వం పాలనను గాలి కొదిలేసి స్కామ్‌లు, కమిషన్లు, ఫోన్ ట్యాపింగ్ వంటి అంశాలతో కాలక్షేపం చేస్తోందని కేటీఆర్ విమర్శించారు. బంగారు పళ్లెం లాంటి రాష్ట్రాన్ని అప్పగిస్తే, దానిని నడపడం చేతకాక రోజుకో డ్రామా ఆడుతున్నారని ఆరోపించారు. ఫార్ములాఈ వంటి కేసుల పేరుతో కాలం వెళ్లదీయడం ఆపి, ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంపై దృష్టి పెట్టాలని ముఖ్యమంత్రికి సూచించారు. ఇప్పటికైనా మోసపూరిత రాజకీయాలు స్వస్తి పలికి ప్రజా సంక్షేమం కోసం పని చేయాలని కేటీఆర్ డిమాండ్ చేశారు.

పంచాయతీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ సాధించిన ఘనవిజయంపై కేటీఆర్ హర్షం వ్యక్తం చేశారు. కడియం శ్రీహరి వంటి పెద్ద నాయకులు అధికార పార్టీ ప్రలోభాలకు లోనై పార్టీ వీడినా, గ్రామాల్లోని సామాన్య కార్యకర్తలు ధైర్యంగా నిలబడి కొట్లాడి గెలిచారని కొనియాడారు. గెలిచిన సర్పంచులపై కాంగ్రెస్ ఒత్తిడి తెచ్చే అవకాశం ఉందని, అయితే గ్రామ పంచాయతీలకు ఉన్న రాజ్యాంగబద్ధమైన అధికారాలను గుర్తించి ప్రలోభాలకు లొంగకుండా అభివృద్ధిపై దృష్టి పెట్టాలని సూచించారు. కేంద్ర నిధుల్లో 75 శాతం నేరుగా పంచాయతీలకే వస్తాయని, గ్రామానికి సర్పంచ్ కూడా ముఖ్యమంత్రి లాంటివారేనని ఆయన గుర్తు చేశారు. తండాలను గ్రామ పంచాయతీలుగా మార్చి అభివృద్ధి చేసిన ఘనత కేసీఆర్‌దేనని, తెలంగాణ గ్రామాలకు జాతీయ స్థాయిలో అనేక అవార్డులు వచ్చాయని కేటీఆర్ పేర్కొన్నారు. కాంగ్రెస్ వేధింపుల నుంచి సర్పంచులను కాపాడటానికి ప్రతి జిల్లాలో 'లీగల్ సెల్' ఏర్పాటు చేస్తామని భరోసా ఇచ్చారు. లగచర్లలో గిరిజనులపై జరిగిన అరాచకాలపై తాము చేసిన పోరాటం వల్లే ప్రభుత్వం వెనక్కి తగ్గిందని చెప్పారు. రానున్న మున్సిపల్, జడ్పీటీసీ ఎన్నికల్లోనూ ఇదే ఉత్సాహంతో గెలిచి, భవిష్యత్తులో తిరిగి కేసీఆర్‌ను ముఖ్యమంత్రిని చేయడమే లక్ష్యంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, ఎమ్మెల్సీ రవీందర్ రావు, జిల్లా అధ్యక్షురాలు మాలోత్ కవిత, మాజీ మంత్రి సత్యవతి రాథోడ్, మాజీ ఎంపీ వినోద్ కుమార్ మరియు మాజీ ఎమ్మెల్యేలు శంకర్ నాయక్, రెడ్యా నాయక్, హరిప్రియ నాయక్ వంటి ప్రముఖ నాయకులు పాల్గొన్నారు.

# ఖైరతాబాద్ ఉప ఎన్నిక తప్పదా?

( మొదటిపేజీ తరువాయి )

కార్యకర్తల ద్వారానే వచ్చిందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. కార్యకర్తల అండతోనే తాను ఆరు సార్లు ఎమ్మెల్యేగా గెలిచానని.. ఒకవేళ ఖైరతాబాద్ అసెంబ్లీ నియోజకవర్గానికి మరోసారి ఎన్నికలు వస్తే ఖచ్చితంగా గెలుస్తానని ఎమ్మెల్యే దానం నాగేందర్ ధీమా వ్యక్తం చేశారు. తాను ఏ పార్టీలో ఉంటే ఆ పార్టీ గెలుస్తుందని చెప్పుకొచ్చారు. తాను ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీలోనే ఉన్నానని.. కాంగ్రెస్ పార్టీలోనే కొనసాగుతానని చెప్పుకొచ్చారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై సెటైర్లు వేశారు. ముఖ్యమంత్రిని ఏక వచనంతో సంబోధించడం సరికాదు అని దానం నాగేందర్ సూచించారు. సీఎం పదవికి గౌరవం ఇవ్వాలి. విమర్శలు చేస్తే ప్రతి విమర్శలు కూడా ఎదుర్కోవాలి అని కౌంటర్ ఇచ్చారు. కార్యకర్తల వల్లే తాను ఈ స్థాయిలో ఉన్నానని...తనకు కార్యకర్తలే బలం అని ఎమ్మెల్యే దానం నాగేందర్ చెప్పుకొచ్చారు. కార్యకర్తల అండతో ఆరుసార్లు ఎమ్మెల్యేగా గెలుపొందానని...ఉప ఎన్నిక వస్తే కూడా మరోసారి గెలుస్తానని దానం నాగేందర్ ధీమా వ్యక్తం చేశారు.

తెలంగాణ రాజకీయాల్లో మరోసారి పార్టీ ఫిరాయింపుల అంశం రాజుకుంటుంది. బీఆర్ఎస్ పార్టీ నుండి గెలిచి కాంగ్రెస్‌లో చేరిన ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్...అనంతరం కాంగ్రెస్ పార్టీ తరపున సికింద్రాబాద్ పార్లమెంట్‌కు పోటీ చేసి ఓడిన సంగతి తెలిసిందే. టెక్నికల్‌గా ఎమ్మెల్యే దానం నాగేందర్ పార్టీ ఫిరాయింపులకు పాల్పడ్డారనేది నిర్ధారణ అవుతుంది. ఈ క్రమంలో దానం నాగేందర్‌పై అనర్హత వేటు వేయడం ఖాయం అనే ప్రచారం జరుగుతుంది. ఇలాంటి సందర్భంలో మాజీమంత్రి దానం నాగేందర్ చేసిన వ్యాఖ్యలు కలకలం రేపుతున్నాయి.ఉప ఎన్నికకు కూడా సై అన్నట్లు వ్యాఖ్యలు చేశారు.ఇక తనపై వేటు ఖాయమనుకున్నారో ఏమో ఏకంగా తాను కాంగ్రెస్ పార్టీలోనే ఉన్నట్లు స్పష్టం చేశారు.'ఇతర ఎమ్మెల్యేలు ఏ పార్టీలో ఉన్నారో నాకు తెలియదు కానీ నేను మాత్రం స్పష్టంగా కాంగ్రెస్ పార్టీలోనే ఉన్నాను'అని స్పష్టం చేశారు. భవిష్యత్‌లో కూడా కాంగ్రెస్ పార్టీలోనే కొనసాగుతానని ఎమ్మెల్యే దానం నాగేందర్ చెప్పుకొచ్చారు.




'నేను ఏ పార్టీలో ఉంటే ఆ పార్టీ గెలుస్తుంది. ప్రజల ఆశీస్సులు నాకు ఎప్పుడూ ఉంటాయి. గెలుపు గుర్రం ఎక్కడం నాకేం కొత్తకాదు. రాబోయే గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగరేయడమే తన లక్ష్యం'అని ఎమ్మెల్యే దానం నాగేందర్ చెప్పుకొచ్చారు. నగరంలోని 300 డివిజన్లలో స్వయంగా ప్రచారం చేసి కాంగ్రెస్ ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్తానని ప్రకటించారు. జీహెచ్ఎంసీ పరిధిని ఓఆర్ఆర్ వరకు విస్తరించడంతో హైదరాబాద్ మరింత అభివృద్ధి చెందుతుందని ఎమ్మెల్యే దానం నాగేందర్ స్పష్టం చేశారు. ఇదిలా ఉంటే ఎమ్మెల్యే దానం నాగేందర్ అనర్హత పిటిషన్ స్పీకర్ వద్ద విచారణలో ఉంది. ఎమ్మెల్యేల ఫిరాయింపు ఆరోపణలపై ఇటీవల స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ సంచలన నిర్ణయం తీసుకున్న సంగతి తెలిసిందే. ఫిరాయింపు ఆరోపణలు ఎదుర్కొంటున్న ఎమ్మెల్యేలు బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, గూడెం మహిపాల్ రెడ్డి, తెల్లం వెంకట్రావు, ప్రకాష్ గౌడ్, అరికపూడి గాంధీలు పార్టీ ఫిరాయించినట్లు ఆధారాలు లేవంటూ.. ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్లను స్పీకర్ కొట్టివేశారు. ఇక పోచారం శ్రీనివాస్‌రెడ్డి, కాలె యాదయ్య, సంజయ్ కుమార్‌ల ఫిరాయింపు ఆరోపణలపై స్పీకర్ తుది తీర్పు ఇవ్వాల్సి ఉండగా.. ఫిరాయింపుల ఆరోపణలు ఎదుర్కొంటున్న కడియం శ్రీహరి, దానం నాగేందర్‌లకు కూడా ఇప్పటికే స్పీకర్ నోటీసులు ఇచ్చారు. స్పీకర్ నోటీసులపై స్పందించిన కడియం శ్రీహరి.. తాను బీఆర్ఎస్ పార్టీలోనే ఉన్నట్లు స్పష్టం చేశారు. కానీ దానం నాగేందర్ మాత్రం ఇప్పటివరకు స్పీకర్‌కు ఎలాంటి వివరణ ఇవ్వకపోవడం గమనార్హం. ఇలాంటి తరుణంలో తాను కాంగ్రెస్ పార్టీలోనే ఉన్నానని చెప్పడంతో.. ఆయన తన ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసే యోచనలో ఉన్నట్లు రాజకీయ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. అదే జరిగితే తెలంగాణలో మరో ఉపఎన్నిక రానుందనే ఊహాగానాలు వెలువడుతున్నాయి.

# వెబినార్‌ను విజయవంతంగా నిర్వహించిన సీబీఐటీ


**హైదరాబాద్, విశాలభారతి:**

ఎంసీఏ విభాగం ఆధ్వర్యంలో "జెనరేటివ్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ లో తాజా ధోరణులు" అనే అంశంపై 27 డిసెంబర్ 2025 ఉదయం 10:00 గంటలకు జాతీయ స్థాయి వెబినార్‌ను విజయవంతంగా నిర్వహించారు. ఈ వెబినార్‌కు ప్రముఖ పరిశ్రమ నిపుణులు, సోలార్ విండ్స్ డైరెక్టర్ పి. వెంకట దీక్షిత్ ముఖ్య అతిథిగా హాజరై, జెన్ఏఐ లో జరుగుతున్న తాజా అభివృద్ధులు, వాస్తవ ప్రపంచ వినియోగాలు, పరిశ్రమలో పెరుగుతున్న అవకాశాలు, నైతిక అంశాలు మరియు భవిష్యత్ దిశలపై వివరించారు. ఆయన ప్రసంగం విద్యార్థులు, పరిశోధకులు మరియు పరిశ్రమ నిపుణులకు ఎంతో ప్రేరణాత్మకంగా నిలిచింది. ఈ కార్యక్రమానికి కన్వీనర్‌గా సిబిఐటి , ఎమ్ సిఏ విభాగాధిపతి డా. బి. ఇందిర, కోఆర్డినేటర్‌గా డా. జి. ఎన్. ఆర్. ప్రసాద్ వ్యవహరించారు. దేశవ్యాప్తంగా వివిధ విద్యాసంస్థల నుంచి విద్యార్థులు, పరిశోధకులు, అధ్యాపకులు మరియు పరిశ్రమ నిపుణులు పెద్ద సంఖ్యలో పాల్గొని, ఈ వెబినార్‌ను ఘన విజయంగా మలిచారు. జెన్ఏఐ సాంకేతికత సాఫ్ట్‌వేర్ అభివృద్ధి, సైబర్ భద్రత, డేటా విశ్లేషణ, ఆటోమేషన్ వంటి అనేక రంగాలలో తీసుకువస్తున్న విప్లవాత్మక మార్పులను ఈ వెబినార్ స్పష్టంగా తెలియజేసింది. ఇంటరాక్టివ్ ప్రశ్నోత్తర సెషన్‌లో పాల్గొన్నవారు తమ సందేహాలను నివృత్తి చేసుకుని, నూతన అవగాహనను పొందారు. ఈ వెబినార్‌కు ఎటువంటి రిజిస్ట్రేషన్ ఫీజు లేకుండా నిర్వహించబడగా, పాల్గొన్న ప్రతి ఒక్కరికీ ఈసర్టిఫికెట్‌లు అందించబడ్డాయి. ఈ జాతీయ స్థాయి వెబినార్ విజయవంతమైన నిర్వహణ ద్వారా, విద్యా సంస్థలు -పరిశ్రమల మధ్య అనుసంధానాన్ని బలోపేతం చేయడం, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంపై అవగాహన పెంపొందించడం మరియు భవిష్యత్‌కు అవసరమైన నైపుణ్యాలతో విద్యార్థులను సన్నద్ధం చేయడంలో సిబిఐటి తన నిబద్ధతను మరోసారి చాటిందని కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ సి వి నరసింహులు తెలిపారు.




# అంగరంగ వైభవంగా అయ్యప్ప స్వామి ఆరట్టు ఉత్సవం

**భీంగల్ విశాలభారతి:** నిజామాబాదు భీంగల్ పట్టణంలోని చొక్కయ్యగుట్ట ప్రాంతంలో గల అయ్యప్ప స్వామి ఆలయంలో అయ్యప్ప స్వాములు అరట్టు ఉత్సవాన్ని గురుస్వామి పోల్కం సుదర్శన్, భూమేష్, రత్నం గురుస్వామిల ఆధ్వర్యంలో అయ్యప్ప సన్నిధానంలో వైభవోపేతంగా పూజలు నిర్వహించారు. శుక్రవారం రాత్రి అయ్యప్ప సన్నిధిలో పవన్ శర్మ గురుస్వామి ఆధ్వర్యంలో మెట్ల పూజా నీ ఘనంగా నిర్వహించి గణపతి సుబ్రహ్మణ్యస్వామి అయ్యప్పలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. శనివారం ఉదయం అయ్యప్ప స్వామికి ఆరట్టు ఉత్సవాన్ని ఎంతో వైభవోపేతంగా నిర్వహించారు. అయ్యప్ప స్వామి ఉత్సవ విగ్రహాన్ని ప్రత్యేకంగా అలంకరించి రథం పై ఉంచి పట్టణంలోని బడా భీమ్‌గల్ చౌరస్తాలోని హనుమాన్ టెంపుల్ వద్ద ప్రారంభమై పట్టణంలోని ప్రధాన వీధుల గుండా ఊరేగింపు నిర్వహించారు స్వామివారి ఊరేగింపు రథన్ని మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ కన్నె ప్రేమలత సురేందర్ ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రారంభించారు. ఈ ఊరేగింపు అయ్యప్ప స్వామి ఆలయం నుండి ప్రారంభమై ముచ్కురు చౌరస్తా నంది గల్లి అంగడి బజార్ మీదుగా పట్టణ ప్రాంతంలోని పలు ప్రదాన విధుల గుండా వరకు ఊరేగింపు కొనసాగించి అయ్యప్ప సన్నిధానం వద్ద కోలనులో ను పంపానదిగా భావిస్తూ అయ్యప్ప స్వామి విగ్రహాన్ని అందులో జలకలాడించారు. ఊరేగింపు



కార్యక్రమంలో అయ్యప్ప స్వాములు ఒంటిపై రంగులు పూసుకొని నృత్యాలు చేస్తూ, స్వామివారికి అభిషేకములు, పడిపూజ నిర్వహించారు. అనంతరం భిక్షా కార్యక్రమాన్ని స్వాములు బండి బాలకృష్ణ కుటుంబ సభ్యులు భిక్ష ధాతలుగా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో పట్టణ సీఐ సత్యనారాయణ పోలీస్ సిబ్బంది అయ్యప్ప సేవ సమితి ట్రస్ట్ సభ్యులు యాదగిరి రాజశేఖర్ రమేష్ గురుస్వాములు అయ్యప్ప భక్తులు సర్వ సమాజ కమిటీ అధ్యక్షులు నీలం రవి వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

# కొంచెం పనిచేయండి సీఎం గారూ..!

- జాగృతి జనంబాటలోకవిత నాగర్ కర్నూల్ జిల్లాలో పర్యటించారు
- ఈ సందర్భంగా మీడియా సమావేశంలో ఆమె మాట్లాడారు
- పాలమూరు- రంగారెడ్డిలో సీఎం అవినీతికి పాల్పడుతున్నారన్నారు
- ప్రాజెక్ట్‌కు అనవరంగా వేల కోట్ల ఖర్చు చేస్తున్నారని అరోపించారు
- వరద నీళ్లు ఆపుకుంటా మంటూ ఏపీ నల్లమల్ల సాగర్ కడుతోంది
- దాని ద్వారా తెలంగాణకు అన్యాయం జరుగుతుందని తెలిపారు

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**



పాలమూరు రంగారెడ్డిలో ముఖ్యమంత్రి అవినీతికి పాల్పడుతున్నాడని, కొంచెం పనులు చేస్తే పూర్తయ్యే ప్రాజెక్ట్‌కు వేల కోట్ల ఖర్చు చేస్తున్నారని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఆరోపించారు. జాగృతి జనంబాటలో భాగంగా కవిత నాగర్ కర్నూల్ జిల్లాలో పర్యటించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ మాదిరిగా పాలమూరు రంగారెడ్డిని పరుగులు పెట్టించలేక పోయారని, ఫలితంగా మనం 90 టీఎంసీల నీటి వాటాపై హక్కు పొందలేకపోయామన్నారు. వరద నీళ్లు ఆపుకుంటా మంటూ ఏపీ నల్లమల్ల సాగర్ కడుతోంది. దాని ద్వారా మనకు అన్యాయం జరుగుతుంది. ఏపీ కడుతున్నట్లే తెలంగాణ ప్రభుత్వం కూడా ఒక కొత్త ప్రాజెక్ట్ కట్టాలి. పాలమూరు రంగారెడ్డికి నీటి సోర్స్ ను శ్రీశైలం నుంచి తీసుకోవటమంటే శాశ్వతంగా జలవివాదానికి తెరలేపినట్లేనని కవిత అన్నారు. వట్టెం రిజర్వాయర్‌లో నల్లమట్టి కోసం తీసుకున్న 9 వందల ఎకరాలు కాంట్రాక్టర్ల చేతిలో ఉన్నాయన్నారు. ముఖ్యమంత్రికి దమ్ముంటే ఆ భూములను రైతులకు ఇప్పించాలన్నారు.రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ పై జాగృతి కోర్టుకు వెళ్లింది? బీఆర్ఎస్ ప్రభుత్వం కోర్టుకు ఎందుకు వెళ్లలేదు? ఏలూరు పంప్ హౌస్ విషయంలో హరీష్‌రావు అవినీతి చేశారని కవిత ఆరోపించారు.జాగృతి జనంబాటలో భాగంగా నాగర్ కర్నూల్ జిల్లాకు వచ్చాం. మొత్తం రాష్ట్ర వ్యాప్తంగా 33 జిల్లాలు తిరుగుతూ క్షేత్ర స్థాయిలో పరిస్థితులను పర్యవేక్షిస్తున్నామన్నారు. ప్రజల సమస్యలు తెలుసుకొని ప్రభుత్వాలపై ఒత్తిడి పెంచుతున్నాం. దీర్ఘకాలికంగా ఉన్న సమస్యలపై పోరాటాలు చేసే విధంగా ప్రయత్నం చేస్తున్నామని వివరించారు. ఇక నాగర్ కర్నూల్ గురించి మాట్లాడితే 1904 నుంచి కూడా ఇక్కడ రైలు కూత వినబడలేదు. గద్వాల మాచర్ల రైల్ లైన్ ను ఇప్పటి వరకు పూర్తి చేయలేదు. ఇక్కడి ఎంపీ గారు ఆ ప్రాజెక్ట్ ను పూర్తి చేయించే బాధ్యత తీసుకోవాలి. తెలంగాణ వచ్చిన 12 ఏళ్ల తర్వాత కూడా నాగర్ కర్నూల్ కు రైలు రాకపోవటం దారుణం అన్నారు. ఇక్కడ రైలు మార్గం వస్తే ఈ జిల్లా అభివృద్ధి చెందుతుంది. నాగర్ కర్నూల్ లోని నాలుగు నియోజకవర్గాల్లో 36 శాతం అటవీ భూములే ఉన్నాయ న్నారు. ఎన్నో వనరులు ఉన్న ఈ ప్రాంతాన్ని ఎంతో అభివృద్ధి చేయాల్సి ఉంది. డిబీర్స్ అనే సంస్థ 14 ఏళ్ల క్రితం ఇక్కడ మైనింగ్ చేస్తామంటే దాన్ని అడ్డుకున్నాం. సాంబశివుడు అన్న గారు నేను కలిసి ఇక్కడ మైనింగ్ చేయకుండా ఆపగలిగామని తెలిపారు.

తెలంగాణ ఆవిర్భావం తర్వాత కూడా కృష్ణా జలాల్లో ఈ జిల్లాకు అన్యాయమే జరిగింది. అసలు నీళ్లల్లో నిప్పు రవ్వలు రగిలిందే మన నీటి వాటా కోసం. కృష్ణా నది మహబూబ్ నగర్ జిల్లాలో 308 కిలోమీటర్లు పారుతుంది. కానీ ఎన్నడూ కూడా మనం ఉన్నటువంటి నీటిని పూర్తి స్థాయిలో వాడుకోలేకపోయాం. అన్ని లెక్కలు వేసి మనం 299 టీఎంసీలు వాడుకునే పరిస్థితి ఉందన్నారు. కానీ వాటిని కూడా పూర్తిగా వాడుకోలేదు. కృష్ణాలో మనకు 550 టీఎంసీలు రావాలి. వాటిని కృష్ణా పరివాహాక ప్రాంతంలో వాడుకునే ఆస్కారం ఉంటుంది. ఏదైతే 45, 45 టీఎంసీలు ఎక్సెస్ గా ఉందో 90 టీఎంసీల కోసం పాలమూరురంగారెడ్డి ప్రాజెక్ట్ ను బీఆర్ఎస్ స్టార్ట్ చేసింది. కానీ కాళేశ్వరం పరుగులు పెట్టినట్లు పాలమూరురంగారెడ్డి పరుగులు పెట్టి ఉంటే రిజల్ట్ వేరే విధంగా ఉంటుండే. వట్టెం రిజర్వాయర్ కు సంబంధించి కాల్వలు, దాని వ్యవస్థ ఎక్కడ పూర్తి కాలేదు. తెలంగాణ వచ్చాక ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలో 6 లక్షల ఎకరాలకు నీళ్లిచ్చామని బీఆర్ఎస్ చెబుతోంది. కానీ మహబూబ్ నగర్ లో 25 లక్షల ఎకరాలు పంటలు పండే భూములే ఉన్నాయి. తెలంగాణ వచ్చిన 12 ఏళ్లలో కేవలం ఆరున్నర లక్షల ఎకరాలకే నీళ్లు ఇచ్చారని కవిత ఆరోపించారు.

ఎన్నికలకు ముందు కేసీఆర్ గారు నార్లపూర్ పంప్ హౌస్ స్టార్ట్ చేశారు. కానీ కాంగ్రెస్ వచ్చిన రెండేళ్లలో తట్టెడు మట్టి కూడా ఎత్తిపోయలేదు. ముఖ్యమంత్రి ఎడ్యుకేషన్, ఇరిగేషన్ అంటారు. కానీ ఆయనది డైవర్షన్, కరప్షన్ విధానం.అని ఆరోపించారు. ఆయన పాలమూరు రంగారెడ్డికి రూ.400 కోట్లు ఇచ్చిన అని చెబుతున్నారు. మరి అంత డబ్బులు ఇస్తే ఒక్క తట్టెడు మట్టి కూడా ఎందుకు ఎత్తిపోయలేదు. నారాయణపేట్ కొడంగల్ కోసం మేఘా సంస్థ, పొంగులేటి సంస్థలకు వెయ్యి కోట్ల చొప్పున అడ్వాన్స్ లు ఇచ్చారు. బీఆర్ఎస్ హయాంలో అడ్వాన్స్ గా ఇచ్చే సంస్కృతి లేకుండే. కానీ ఈ ముఖ్యమంత్రి అడ్వాన్స్ గా డబ్బులు ఇచ్చారు. పాలమూరు రంగారెడ్డిలో కొంచెం పనిచేస్తే పూర్తి అయ్యే దానికి మీరు డబ్బులు ఇవ్వలేదని కవిత ఆరోపించారు.

# మద్యం పోసుకో దోసుకో

- మద్యానికి దారులు తాగుబోతులు తీరుతున్నబార్లు
- ఏం జరిగిన పర్లేదు నష్టం అమ్ముకోండి మీ ఇష్టం
- కమ్ముతున్న మద్యం నిషా పట్టణమంతా రసాబస

**భద్రాచలం, విశాలభారతి:** భద్రాచలం పట్టణంలో నిబంధనలకు విరుద్ధంగా మద్యం అమ్మకాలు జరుగుతుండటం సర్వసాధారణమైంది అధికారులు సోద్యంచూస్తూ ప్రేక్షక పాత్ర పోషిస్తున్నారనే అపవాదు మూటగట్టుకుంటున్నారు మద్యం లైసెన్స్ షాపులను హైవే రోడ్ల పైన పెట్టడం వలన ట్రాఫిక్ అంతరాయం ఏర్పడుతుంది తాగిన వాళ్లు మత్తులో హైవే వెహికల్స్ పైన పడటం యాక్సిడెంట్లు అవ్వటం జరుగుతుంది అక్కడే గొడవ కొట్లాటలు అనేవి చోటు చేసుకుంటున్నాయి మద్యం లైసెన్స్ షాపులను కూడా పెట్టడం ప్రమాదాలకు నిలయాలుగా మారాయి అసలు లైసెన్స్ దారులే మద్యం అమ్మకాలు చేపట్టలేదు లైసెన్సును పొందిన గిరిజనులు మాత్రం ఆర్థికంగా వెనుకపాడుతనంగానే ఉన్నారని చెప్పాలి మద్యం లైసెన్సులను డబ్బుతో కొనుక్కొని మద్యాన్ని ప్రభుత్వా నిబంధనలకు విరుద్ధంగా చట్టాలను కూడా అతిక్రమించి వారికి ఇష్టానుసారంగా మద్యం ఎరులై పారించటం భద్రాచలంలో అనేక సంఘటనలకు కారణం అవుతున్నాయి ఈ ప్రాంతం ఒక ప్రత్యేకమైన ప్రాంతంగా చెప్పబడుతుంది ముక్కోటి కైన మద్యం షాపులను బందు చేసే అధికారి లేకపోవడం ప్రజల్లో ఆందోళన కలిగిస్తుంది కాలనీలలో ఏ కొట్లో చూసిన మద్యం సీసాలు తారసపడుతున్నాయి బెల్ట్ షాపులను అధికారులే ప్రోత్సహించటం జరుగుతుందని ప్రజలు అభిప్రాయపడుతున్నారు కాలనీలో బెల్ట్ షాపులు ఉండటం వలన అర్ధరాత్రి కూడా యువకులు తాగి అల్లర్లకు కారణం అవుతున్నాయి భద్రాచలం పట్టణంలో సంపూర్ణంగా మద్యం నిషేధిస్తేనే కొంత అల్లర్లు అరికట్టడానికి అవకాశం ఉంటుందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు మద్యం సిండికేట్ గా ఏర్పడి విచ్చలవిడిగా మద్యం అమ్మకాలు జరుగుతున్నాయని పిసా చట్టం ఊసే లేకపోవడం అధికారుల పనితీరు డొల్లతనం కనిపిస్తుందని అనేక ప్రజా సంఘాలు వారి గొంతును వినిపిస్తున్నారు డబ్బు ఉంటే ఏ చట్టం అయినా చీకటి వ్యాపారులకు చుట్టంగా మారటం జరుగుతుందని భద్రాచలం మద్యం మాఫియాను చూస్తే అర్థమవుతుంది మద్యం అమ్మకాలు యదేచ్ఛగా జరగటం బెల్ట్ షాపులకు మద్యాన్ని విక్రయించడం వలన స్థానిక ప్రజలు భయాందోళనలకు గురవుతున్నారు ఇప్పటికైనా ఉన్నతాధికారులు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని మద్యం ముఠాని అరికట్టి భద్రాచలం ప్రాంత ప్రజల ప్రాణాలను కాపాడాలని మద్యం లేని భద్రాచలాన్ని చూసే విధంగా అధికారులు ప్రణాళికతో పనిచేయాలని విశ్లేషకులు భావిస్తున్నారు లేదంటే ఈ ప్రాంతంలో తాగుబోతుల భద్రాచలం గా నామకరణం చేసే విధంగా తయారవుతుందని భద్రాచలం అంటేనే అల్లర్లకు కొట్లాటలకు గ్యాంగ్ వార్లకు మర్డర్లకు అడ్రస్ గా ఉండే విధంగా తయారవుతుందని ఈ



ప్రాంతంలో ఉన్న మానవత్వం మంచి చచ్చిపోతాయని ఇతర ప్రాంతాల నుంచి వచ్చే యాత్రికులకు భద్రాచలంపై చెడు ప్రభావం చూపే విధంగా ఉంటుందని తక్షణమే ఉన్నత అధికారులు భద్రాచలం యొక్క పేరు ప్రతిష్టలకు భంగం వాటిల్లకుండా మద్యపానం నిషేధాన్ని అమలు చేయాలని భద్రాచలం ప్రాంత ప్రజల అభిప్రాయాలను గౌరవించాలని వారు కోరుతున్నారు

## అటకెక్కిన పారిశుద్ధ్యం

- పేరుకే మొయినాబాద్ మున్సిపాలిటీ
- కాలనీల్లో పేరుకుపోతున్న చెత్త



**మొయినాబాద్ , విశాలభారతి:** మొయినాబాద్ మున్సిపాలిటీ పరిధిలో పారిశుద్ధ్య పరిస్థితులు తీవ్రంగా క్షీణించాయి. ఎక్కడ చూసినా చెత్త చెదారం దర్శనం ఇస్తుండటంతో ప్రజలు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. రోడ్లపై డ్రైనేజీ నీరు నిలిచిపోవడంతో నడవడమే కష్టంగా మారింది.గతంలో వేసిన సీసీ రోడ్లు ప్రస్తుతం చాలా చోట్ల పూర్తిగా దెబ్బతిన్నప్పటికీ, వాటి మరమ్మతులపై మున్సిపాలిటీ అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. కాలనీల్లో చెత్త బండ్లు సక్రమంగా రాకపోవడంతో చెత్త అక్కడక్కడే పేరుకుపోయి, దోమల బెడద పెరిగిందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ కారణంగా డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధులు వ్యాపించే ప్రమాదం ఉందని కాలనీవాసులు చెబుతున్నారు. ప్రధాన రహదారులతో పాటు శ్రద్ధ కాలనీల్లో పరిస్థితి మరింత దయనీయంగా ఉందని స్థానికులు పేర్కొన్నారు. మున్సిపాలిటీ సిబ్బంది ప్రజలకు అందుబాటులో లేకపోవడంతో తమ సమస్యలను ఎవరికి చెప్పాలో తెలియక ప్రజలు సతమతమవుతున్నారు. అలాగే కాలనీల్లో మున్సిపాలిటీ, పారిశుద్ధ్య సిబ్బంది పర్యటించి ప్రజలకు అవగాహన కల్పించడంలో పూర్తిగా విఫలమయ్యారని విమర్శలు వినిపిస్తున్నాయి. కనీసం కాలనీల్లో చెత్త డబ్బాలు ఏర్పాటు చేసి, చెత్త సేకరణను క్రమబద్ధీకరించాలని ప్రజలు మున్సిపాలిటీ అధికారులను కోరుతున్నారు.

## భూభారతి పెండింగ్ దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

- కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి

**నిజామాబాద్, విశాలభారతి:** భూభారతి పెండింగ్ దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి ఆదేశించారు. శనివారం ఆయన నందిపేట తహసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించి, భూభారతి పెండింగ్ దరఖాస్తులపై రెవెన్యూ అధికారులు, సిబ్బందితో సమీక్ష జరిపారు. నందిపేట మండలంలోని ఒక్కో గ్రామం వారీగా పెండింగ్ లో ఉన్న భూభారతి దరఖాస్తులను ఎలా పరిష్కరించాలనే విషయాలపై కలెక్టర్ మార్గనిర్దేశం చేశారు. అర్హులైన ప్రతి ఒక్కరికి న్యాయం జరిగేలా చొరవ చూపాలన్నారు. రెవెన్యూ సదస్సులలో వచ్చిన అర్జీలను, సాదాబైనామా పెండింగ్ దరఖాస్తులను వేగంగా పరిష్కరించాలని అన్నారు. అర్జీలను తిరస్కరించినట్లైతే అందుకు గల కారణాలను స్పష్టంగా పేర్కొనాలని సూచించారు. చిన్నచిన్న కారణాలతో అర్జీలను తిరస్కరించకూడదని, అర్హులైన వారికి యాజమాన్య హక్కులు కల్పించాలనే ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా పని చేయాలని హితవు పలికారు. ఎలాంటి ఒత్తిడికి లోను కాకుండా, పూర్తి పారదర్శకంగా వ్యవహరించాలని, భూభారతి చట్టంలోని నిబంధనలకు అనుగుణంగా పని చేయాలన్నారు. తదుపరి సమీక్ష నాటికి స్పష్టమైన ప్రగతి కనిపించాలని అన్నారు. సమీక్షా సమావేశంలో తహసిల్దార్ సంతోష్, రెవెన్యూ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## విషసర్పాలతో వణికి పోతున్న కాలనీ వాసులు



**నడిగూడెం, విశాలభారతి:** మండలంలోని కరివిరాల గ్రామానికి గత బిఆర్ఎస్ ప్రభుత్వం 50 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు మంజూరు చేసి కోదాడ ఆర్డీవో సమక్షంలో లాటరీ పద్ధతి ద్వారా అర్హులను ప్రకటించారు. కాని ఆ కాలనీ లో 23 ఇండ్లకు సంబంధించిన కుటుంబాలు మాత్రమే నివాసం ఉండటం మాత్రమే జరుగుతుందని మిగిలిన 27 ఇండ్లకు సంబందించిన కుటుంబాలు నివాసం ఉండకపోవడంతో ఆ నివాసలలో పిచ్చి మొక్కలు పెరగడంతో ప్రమాదకరమైన త్రాచుపాములు, రక్తపెంజర్లు తిరుగుతున్నాయని, కాలనీలో ప్రజలు, చిన్న పిల్లలు బయటకు అడుగు పెట్టాలాంటే వణికి పోతున్నారని కాలనీ ప్రజలు వాపోతున్నారు. తక్షణమే అధికారులు స్పందించి 27 ఇండ్లకు సంబంధించిన కుటుంబాలను కాలనీ వచ్చే లాగా చూడాలని లేదా ఇంకా అర్హత కలిగిన వారికి ఇండ్లు కేటాయించాలని వేడుకుంటున్నారు.

## నిరుపయోగంగా గిరిజన బాలుర హాస్టల్ భవనం

- సామాజిక కార్యకర్త సయ్యద్ బషీరుద్దీన్



**కోదాడ, విశాలాభారతి:** కోదాడ శివారు లక్ష్మీపురంలో నిర్మించిన గిరిజన బాలుర హాస్టల్ భవనం నిరుపయోగంగా ఉందని సామాజిక కార్యకర్త సయ్యద్ బషీరుద్దీన్ ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం ఆయన మాట్లాడుతూ భవన నిర్మాణం పూర్తైనా నేటి వరకు ఉపయోగంలోకి తీసుకరాలేదన్నారు. గిరిజన హాస్టల్ కు ఉపయోగపడకపోతే ఈ భవనాన్ని అంగన్వాడీ భవనం ప్రైమరీ హెల్త్ సెంటర్, లైబ్రరీల కోసం కేటాయించే అవకాశాన్ని పరిశీలించాలన్నారు. అధికారులు సరైన నిర్ణయం తీసుకోవాలని కోరారు.

## ఎస్ఐ ని సస్పెండ్ చేయాలి ఎమ్మార్పీఎస్




**కోదాడ, విశాలభారతి:** కోదాడ పట్టణానికి చెందిన దళిత యువకుడు కార్ల రాజేష్ మృతికి కారుకులైన చిలుకూరు ఎస్సైని సస్పెండ్ చేయాలని డిమాండ్ చేస్తూ ఎంఆర్పిఎస్ ఆధ్వర్యంలో మోతె మండల కేంద్రంలో చేపట్టిన రిలే నిరాహార దీక్షలు ఆరవ రోజు చేరుకుంది. ఈ సంఘటనకు కారుకులైన పోలీసులు కూడా సస్పెండ్ చేయాలని మోతే మండల ఇంచార్జ్ చెరుకుపల్లి కిరణ్ మాదిగ మాట్లాడుతూ పోలీసు ఉన్నత అధికారులు ఈ విషయంలో పూర్తిస్థాయి విచారణ జరిపి కారకులైన వారిని సస్పెండ్ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మోతే ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు విజయ్ కుమార్ మాదిగ, మోతే మండల అధ్యక్షులు బుర్ర సునీల్ మాదిగ, గురజాల వెంకన్న పెరుగు, పవన్, శీను, రాము తదితరులు పాల్గొన్నారు.

## బొక్క కోసం కుక్కలా ఎదురుచూసే పరిస్థితి నీది



- మా పార్టీ నాయకుల గురించి మాట్లాడే అర్హత నీకు లేదు
- మాజీ సర్పంచ్ బచ్చల భారతి

**మణుగూరు, విశాలభారతి :**

బొక్క కోసం కుక్కలా ఎదురుచూస్తూ మండల అధ్యక్ష పదవి కోసం అర్హత లేని స్టేట్మెంట్లు ఇస్తున్న నవీన్ తన స్థాయిని గుర్తించాలని తెలుగుదేశం పార్టీ నాయకురాలు, మాజీ సర్పంచ్ బచ్చల భారతి పేర్కొన్నారు. శనివారం నాడు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీపై ఎమ్మెల్యే తీరుకు నిరసనగా రాష్ట్ర నాయకులు వట్టం నారాయణ దొర స్టేట్మెంట్ ఇస్తే అర్హత లేని నవీన్ విషయం తెలియకుండా ఖండిస్తున్నానంటూ ఇచ్చిన ప్రకటనలు హాస్యాస్పదంగా ఉన్నాయన్నారు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో పినపాక నియోజకవర్గం లో టిడిపి దమ్మేంటో తెలుసు కాబట్టి ఆనాడు మీ ఎమ్మెల్యే మా కార్యాలయానికి వచ్చి మా మద్దతు కావాలని కోరడం వల్లే కాంగ్రెస్ పార్టీని గెలిపించేందుకు తామంతా కృషి చేశాం. రాష్ట్రవ్యాప్తంగా టిడిపి మద్దతుతోనే కాంగ్రెస్ పార్టీ విజయం సాధించిందని స్వయాన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించారు. అది తెలుసుకోకుండా అర్హత లేని నవీన్ అడ్డగోలు మాటలు మాట్లాడడం తగ్గించుకుంటే మంచిది అడ్డగోలుగా మాట్లాడితే నాలుక చీరేస్తాం జాగ్రత్త అని హెచ్చరించారు. మా నాయకుడు వట్టం నారాయణ మాట్లాడిన దాంట్లో ఏదైనా తప్పు ఉంటే ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు స్పందించాలి కానీ మండల అధ్యక్ష పదవి కోసం కక్కుర్తి పడే నువ్వు మా గురించి మాట్లాడితే తగిన బుద్ధి చెబుతాం అని తెలిపారు. మా మద్దతు కోరి పాయం మా కార్యాలయం కి వచ్చిన రోజు నువ్వు ఎక్కడ ఉన్నావో ఒకసారి పరిశీలించుకో, మీకు అంత దమ్మే ఉంటే ఆరోజు గతిలేక మా దగ్గరకు ఎందుకు వచ్చారో మీ నాయకుల్ని అడిగి తెలుసుకో, పదేళ్లు సర్పంచ్ గా ఉండి సమితి సింగారం పంచాయతీని పట్టించుకోలేదని విమర్శిస్తున్న మీరు మా కుటుంబాన్ని పొంగులేటి దగ్గరికి తీసుకువెళ్లి నా గురించి, 10 ఏళ్ల నా పాలన గురించి గొప్పగా వివరించిన రోజున ఈ జ్ఞానం ఏమైంది. ఇచ్చిన మాటను నిలబెట్టుకోలేక దాన్ని సమర్ధించుకునేందుకు ఈరోజు మీరు మాట్లాడుతున్నది పాలు తాగి రొమ్ము గుద్దిన తీరుగా ఉందన్నారు. స్థాయిని మరిచి గిరిజనులను చిన్నచూపు చూస్తూ తప్పుడు మాటలు మాట్లాడితే తాటతీస్తామని అన్నారు.మాకు మద్దతు ఇచ్చిన నాయకులు కూడా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులే అని తెలుసుకో. ఇచ్చిన మాట నిలబెట్టుకోలేని మీ పార్టీ నాయకులు మాట మీద నిలబడే ఆ నాయకుల గురించి మాట్లాడడం చూస్తే దయ్యాలు వేదాలు వల్లించినట్లుగా ఉంది. ఇప్పటికైనా నీ అర్హత స్థాయి గుర్తుంచుకుంటే మంచిదని హెచ్చరించారు.

## రోడ్డెక్కిన వర్కింగ్ జర్నలిస్ట్ సంఘాలు



- కలెక్టర్ కార్యాలయం నందు జర్నలిస్టు సంఘాల ధర్నా
- జీవో 252 సవరణకు డిమాండ్
- టీయుడబ్ల్యూజె ఐక్య సంఘాలు

**నల్గొండ, విశాలభారతి:** నల్గొండ జిల్లాలో జర్నలిస్టులు రోడ్డెక్కారు.జీవో ఎంయస్ నె.252 సవరణకు డిమాండ్ చేస్తూ నల్గొండ జిల్లా కలెక్టరేట్ ఎదుట టీయుడబ్ల్యూజె జర్నలిస్టు ఐక్య సంఘాల ఆధ్వర్యంలో శాంతియుత నిరసన చేపట్టారు. ఈ ధర్నాలో ప్రింట్, ఎలక్ట్రానిక్, డిజిటల్, డెస్క్, కేబుల్, ఇండిపెండెంట్ జర్నలిస్టులు ఐక్యంగా పాల్గొన్నారు.తదనంతరం పలువురు నాయకులు మాట్లాడుతూ జీవో 252లోని స్పష్టతలేని నిబంధనలను వెంటనే సవరించి,అన్ని వర్గాల జర్నలిస్ట్ లకు సముచిత న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. నిరసన అనంతరం జర్నలిస్టు నాయకులు జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రం అందజేశారు.వినతి పత్రాన్ని ప్రభుత్వానికి పంపిస్తామని జిల్లా కలెక్టర్ హామీ ఇచ్చారు.ప్రభుత్వం స్పందించకపోతే రాష్ట్రవ్యాప్తంగా దీర్ఘకాలిక ఆందోళనలకు దిగుతామని జర్నలిస్ట్ నాయకులు హెచ్చరించారు.జర్నలిస్టుల హక్కుల కోసం పోరాటం కొనసాగుతుందని టీయుడబ్ల్యూజె ఐక్య సంఘాల వేదిక స్పష్టం చేసింది.ఈ కార్యక్రమంలో టి ఈ ఏం జె యు నకిరేకల్ నియోజకవర్గం అధ్యక్షులు కొల్లోజు శ్రీకాంత్,మూడ వేణు టీయూడబ్ల్యూజే హెచు 143 జిల్లా కార్యదర్శి,చిర్రబోయిన మల్లేష్ జిల్లా సహాయ కార్యదర్శి,బండారు చంద్ర శేఖర్,నందు తదితరులు పాల్గొన్నారు.

## కన్నుల పండుగగా అయ్యప్ప స్వామి మహా పడిపూజ

- పాల్గొన్న మాజీ డిప్యూటీ స్పీకర్ పద్మదేవేందర్ రెడ్డి

**రామాయంపేట విశాలభారతి:** మెదక్ పట్టణంలోని శ్రీ అయ్యప్ప దేవాలయంలో శనివారం మహా పడిపూజ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఆలయ అర్చకులు వైద్య. రాజు ఆధ్వర్యంలో అయ్యప్ప స్వామికి పంచామృతలతో అభిషేకం నిర్వహించారు.స్వామియే శరణం అయ్యప్ప.. శరణం శరణం అయ్యప్ప.. స్వామి శరణం అయ్యప్ప అంటూ అయ్యప్ప స్వామి నామ స్మరణంతో దేవాలయం మారుమోగింది. ఈ మహా పడిపూజ మహోత్సవానికి పెద్ద ఎత్తున అయ్యప్ప స్వాములు, భక్తులు పాల్గొని అయ్యప్ప నామస్మరణం, భజన పాటలు, భక్తి గీతాలు ఆలపించారు. పూజా కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మాజీ డిప్యూటీ స్పీకర్ యం.పద్మదేవేందర్ రెడ్డి హాజరై అయ్యప్ప స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా పద్మదేవేందర్ రెడ్డి మాట్లాడుతూ...అయ్యప్ప స్వామి మహా పడిపూజ కార్యక్రమంలో పాల్గొనడం ఎంతో ఆనందంగా ఉందని, ప్రజలపై అయ్యప్ప స్వామి కృపా కటాక్షాలు ఉండాలన్నారు. స్వామి వారి చల్లని చూపు మెదక్ జిల్లా ప్రజలపై ఉండాలని కోరారు. అయ్యప్ప స్వామి కరుణాకటాక్షాలతో ప్రజలంతా సుఖసంతోషాలతో సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మెదక్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కృష్ణారెడ్డి, పట్టణ పార్టీ కన్వీనర్ మామిళ్ళ ఆంజనేయులు, న్యాయవాది జీవన్ రావు,మాజీ కౌన్సిలర్లు జయరాజ్, మాయ మల్లేశం, నాయకులు లింగా రెడ్డి, నగేష్, మెడిశెట్టి. శంకర్, రుక్మా చారి, అయ్యప్ప స్వాములు, అయ్యప్ప మాలదారులు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఆర్యవైశ్యులు రాజకీయంగా చైతన్యవంతులు కావాలి

- ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఉప్పల శ్రీనివాస్ గుప్తా



**కోదాడ, విశాలాభారతి:** ఆర్యవైశ్యులు వ్యాపార రంగాల్లోనే కాకుండా రాజకీయంగా చైతన్యవంతులు కావాలని ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఉప్పల శ్రీనివాస్ గుప్తా తెలిపారు. శనివారం కోదాడ పట్టణంలో ఫెడరేషన్ సూర్యాపేట జిల్లా అధ్యక్షులుగా ఇటీవల నియామకమైన ఎర్ర శ్రీనివాస్ ఆహ్వానం మేరకు ఏర్పాటు చేసిన ఆత్మీయ సమావేశంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావుతో కలిసి పాల్గొని మాట్లాడారు. ఆర్యవైశ్యుల అన్ని రంగాల్లో ముందుండి పేదలకు సామాజిక సేవా కార్యక్రమాలు చేపడుతూ ఇతరులకు ఆదర్శంగా నిలవాలన్నారు. తమ సంఘం ఆధ్వర్యంలో దేశంలోని 28 రాష్ట్రాలతో పాటు అనేక దేశాల్లో సేవా కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. ఆర్యవైశ్యులు సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా ఎదిగేందుకు అర్హులైన పేదలకు సంక్షేమ పథకాలు అందించేందుకు ఫెడరేషన్ నిత్యం పనిచేస్తుందన్నారు. వైశ్యుల సంక్షేమం కొరకు ఐవిఎఫ్ అండగా ఉంటుందన్నారు. ఈ సందర్భంగా ఎర్ర శ్రీనివాస్ దంపతులు వారి కుటుంబ సభ్యులతో కలిసి ఉప్పల శ్రీనివాస్ గుప్తాను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ సూర్యాపేట జిల్లా అధ్యక్షులు ఎర్ర శ్రీనివాస్, ఆర్యవైశ్య సంఘ నాయకులు పైడిమరి సత్తిబాబు, నారాయణరావు, వెంకటనారాయణ, ఓరుగంటి ప్రభాకర్, నీలా సత్యనారాయణ, ఇమ్మడి రమేష్, రాయపూడి వెంకటనారాయణ, వెంపటి మధు, ఓరుగంటి కిట్టు, కుక్కడపు బాబు, యాద సుధాకర్, అశోక్,పందిరి సత్యనారాయణ, చల్లా ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## పెన్షనర్ల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి



**కోదాడ, విశాలభారతి:** సూర్యాపేట జిల్లా పెన్షనర్ల సంఘానికి నూతనంగా ఎన్నికైన కార్యవర్గం పెన్షనర్ల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేయాలని ఆ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు రావెళ్ల సీతారామయ్య అన్నారు. శనివారం కోదాడ పట్టణంలోని కార్యాలయంలో కోదాడ యూనిట్ అధ్యక్షులు వేనేపల్లి శ్రీనివాసరావు అధ్యక్షతన ఇటీవల సూర్యాపేట జిల్లా కార్యవర్గంలో కోదాడ నుంచి అధ్యక్షులుగా ఎన్నికైన బొల్లు రాంబాబు, విద్యాసాగర్, రవీంద్రనాథ్ ఠాగూర్, శోభారాణి, పొట్ట జగన్మోహన్ తో పాటు ఇతర సభ్యులకు శుభాకాంక్షలు తెలుపుతూ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం పెన్షనర్లకు ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయాలని అన్ని కార్పొరేట్ ఆసుపత్రుల్లో ఉచిత నగదు వైద్య సేవలు అందేలా చూడాలన్నారు. రాష్ట్ర సంఘం పిలుపుమేరకు పెన్షనర్ల సమస్యలపై జరిగే పోరాటాలకు తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కోదాడ యూనిట్ అధ్యక్షులు వేనేపల్లి శ్రీనివాసరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి శ్యాంసుందర్ రెడ్డి, హమీద్ ఖాన్, జానయ్య, వీరబాబు, భ్రమరాంబ, ఎస్ దాని, బాలేమియా, హాజీ నాయక్ గురవయ్య పందిరి రఘువరన్, ప్రసాద్, తిరుపతమ్మ తదితరులు పాల్గొన్నారు.

## లబ్ధిదారులకు సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ


- పాల్గొన్న పట్టణ అధ్యక్షులు సుర్వి నర్సింహ గౌడ్



**చౌటుప్పల్ విశాల భారతి:** పట్టణ కేంద్రలోని వివిధ వార్డుల నుంచి పలువురు లబ్ధిదారులు కి మునుగోడు శాసన సభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో మంజూరైన సీఎం సహాయనిధి చెక్కులను లక్కారం క్యాంపు కార్యాలయంలో చౌటుప్పల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సుర్వి నర్సింహ గౌడ్ లబ్ధిదారులకు అందచేశారు.ఈ సందర్భంగా పేదలకు ముఖ్యమంత్రి సహాయనిధి పథకం ఎంతో ఉపయోగపడుతుందని,ఈ పథకం ద్వారా ప్రైవేటు ఆసుపత్రుల్లో చికిత్స పొందిన వారికి ఆర్థిక సహాయం అందుతుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఉపాధ్యక్షులు కళ్లెం దయాకర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి బండమిది వెంకటేష్,వార్డు అధ్యక్షులు ఎర్రగోని లింగస్వామి యాదవ్ నలగొండ జిల్లా యువజన ఉపాధ్యక్షులు తోర్పునూరి శ్రీకాంత్ గౌడ్,యువజన నాయకులు శ్రీకాంత్ మరియు కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

## అర్ధరాత్రి దొంగ ఇసుక రవాణా

- ఇసుక రవాణా పై అధికారుల దృష్టి సారించాలి
- ఇసుకరీచుల పునరుద్ధరణకు ప్రణాళిక రూపొందించాలి
- రాత్రి ఇసుక దొంగల భరతం పట్టాలి



**భద్రాచలం, విశాలభారతి:** భద్రాచలం పట్టణంలో రాత్రికి రాత్రి ఇసుక దొంగలు యదేచ్ఛగా ఇసుకను రవాణా చేస్తున్నారు భద్రాచలం ఏజెన్సీ ప్రాంతం లో ఇసుక ర్యాంపులను ఏర్పాటు చేసి ఆదివాసులకు జీవన ఉపాధిని కల్పించకుండా ఉండటం వలన గోదావరి ఇసుక అక్రమ రవాణా జరుగుతుంది అర్ధరాత్రి ఇసుక దొంగలు గోదారిపై పడి ఇసుకను దొంగలిస్తున్నారు 4వేల నుండి 5వేల వరకు ఇసుకను అక్రమ మార్గంలో అమ్ముకుంటున్నారు ఇసుక దొంగల ఆగడాలు రోజు రోజుకి శృతిమించిపోతున్నాయి పగలు ఇండ్ల వద్ద మాట్లాడుకొని రాత్రి రాత్రి ఆ ఇండ్ల వద్ద ఇసుకను అక్రమ మార్గంలో తరలించుతున్నారు అడిగేవారే లేనట్టుగా వారి ఇష్టానుసారంగా ఇసుక రవాణా జరుగుతుంది ప్రతిరోజు రాత్రి ఇసుక మాఫియా ముఠా కట్టి ప్రభుత్వ ఆస్తిని ధ్వంసం చేస్తున్నారు దీనివలన ప్రభుత్వ ఆదాయానికి గండి కొట్టినట్లు అవుతుంది ఇప్పటికైనా అధికారులు దొంగ ఇసుక రవాణా ముఠాను అరికట్టాలి ఏజెన్సీలో ఉన్న చట్టాలను గౌరవిస్తూ వాటిని అమలుపరిచి ఆదివాసుల జీవన విధానాన్ని మెరుగుపరచాలి గ్రామసభల ద్వారా ఇసుక రీచ్ లను ఏర్పాటు చేసి ఆదివాసుల కు ఆర్థిక అభివృద్ధిని సాధిస్తూ ఇటు ప్రభుత్వానికి కూడా ఆదాయాన్ని కలిగే విధంగా ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలి రాత్రికి రాత్రే ట్రాక్టర్ల ద్వారా ఇసుకను దొడ్డి దారిన తొలి వేలకు వేలు సంపాదిస్తున్న అక్రమ ఇసుక రవాణా ముఠాను అరెస్టు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అక్రమ ఇసుక తోలకాలను ఆపి పట్టణ ప్రజల కు ఇసుకను ప్రభుత్వం తక్కువ ధరలో పంపిణీ చేయాలని ప్రజలు వారి అభిప్రాయాలను వ్యక్తపరుస్తున్నారు

## పార్థివదేహానికి నివాళులు అర్పించిన కాంగ్రెస్ నాయకులు



**కోదాడ, విశాలాభారతి:** శనివారం అకాల మరణం పొందిన గుడిబండ గ్రామ వాసి చౌడోజు సత్యనారాయణ చారి పార్థివా దేహానికి నివాళ్లు అర్పించిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తూమాటి నాగిరెడ్డి , ఈర్ల నరోత్తమ్ రెడ్డి , కుక్కడపు నాగరాజు , పులి వెంకటేశ్వర్లు గారు, ఖాజా మేస్త్రి , బాహుద్దీన్, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, చౌడొజు సత్యనారాయణ మృతి చాలా బాధాకరమని, పార్టీ ముఖ్య నాయకుడిని కోల్పోయిందని కాంగ్రెస్ పార్టీ ఆ కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందని అన్నారు.

## పేదల సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ పాలన

- **ఇందిరమ్మ ఇల్లులు - నిరుపేద జీవితాల్లో కొత్త వెలుగులు**
- **ఇందిరమ్మ ఇంటి పనులను పరిశీలించిన**



**విశాలభారతి, కరకగూడెం:** గ్రామపంచాయతీలో సర్పంచ్ పోలేబోయిన సుజాత ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం ద్వారా సంక్షేమ పథకమైన ఇందిరమ్మ ఇల్లు లబ్ధి పొందిన నిరుపేదలు నూతనంగా నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇంటి పనులను పరిశీలించిన కాంగ్రెస్ పార్టీ కరకగూడెం మండల అధ్యక్షులు సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,తెలంగాణ రాష్ట్రం కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం ఇందిరమ్మ రాజ్యంలో నిరుపేదల సొంతింటి కలలు సాకారం అవుతున్నాయని అన్నారు. ఇందిరమ్మ ఇల్లులు నిరుపేదల జీవితాల్లో కొత్త వెలుగులు నింపి భరోసా కల్పిస్తున్నాయన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వంలో అర్హులైన పేదలకు సొంత ఇల్లు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంకల్పం అని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఇలాంటి సంక్షేమ కార్యక్రమాలు కొనసాగుతూ ముఖ్యంగా పినపాక నియోజకవర్గంలో ఎమ్మెల్యేపాయం వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ప్రతి అర్హుడికి న్యాయం జరుగుతుందని వారు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మండల కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు నాగ బండి వెంకటేశ్వర్లు, మండల నాయకులు సోలం బాబు , గొగ్గలి కార్తీక్, పంచాయతీ కార్యదర్శి రామకృష్ణ గారు, కార్యకర్తలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## 300 గ్రాముల గంజాయి స్వాధీనం



**రాజేంద్రనగర్, విశాలభారతి:** అత్తాపూర్ పోలీసులు 300 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. ఇన్స్పెక్టర్ నాగేశ్వరరావు తెలిపిన వివరాల ప్రకారం.. శనివారం సాయంత్రం సులేమాన్ నగర్ లోని కాజా హోటల్ వెనుకాల విశ్వసనీయ సమాచారంతో పోలీసులు రిజ్వాన్, మన్ సింగ్ మహమ్మద్ సల్మాన్ ను అదుపులోకి తీసుకుని వారి నుంచి 300 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. అత్తాపూర్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## శివరాంపల్లిలో తాగుబోతుల వీరంగం

- **బార్ లో రచ్చ రచ్చ**
- **మేనేజర్ తో పాటు మరో వ్యక్తి పై దాడి**



**రాజేంద్రనగర్, విశాలభారతి:** శివరాంపల్లి లోని ఓ బార్ లో తాగుబోతులు రచ్చ రచ్చ చేశారు. నానా హంగామా చేసి మేనేజర్ తో పాటు మరో వ్యక్తిపై దాడి చేశారు. మద్యం మత్తులో రెచ్చిపోయిన కొందరు యువకులు శివరాంపల్లి లో ఉన్న బిగ్ డాడీ బార్ లో మ్యానేజర్ పై శుక్రవారం రాత్రి దాడి చేశారు. మ్యానేజర్ పై బీరు బాటిల్స్ తో దాడికి దిగారు. దాడిని అడ్డుకోబోయిన ఓ యువకుడి తల పగులగొట్టారు. అదే విధంగా విచక్షణరహితంగా దాడి చేశారు. బీరు బాటిల్స్ తో దాడి చేయడంతో తీవ్రంగా గాయపడ్డ మ్యానేజర్, యువకుడు గాయపడటంతో వెంటనే వారిని చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. దుండగులు దాడి చేస్తున్న దృశ్యాలు సీసీ కెమెరాలో నమోదయ్యాయి. బాధితుల ఫిర్యాదు మేరకు రాజేంద్రనగర్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.


## అయ్యప్ప పడిపూజలో పాల్గొన్న ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్



**రాజేంద్రనగర్, విశాలభారతి:** శంషాబాద్ లో శ్రీ శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయంలో జరిగిన మహా మండల పడి పూజలో పాల్గొన్న రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి ప్రకాష్ గౌడ్, ఎమ్మెల్యే ఈ కార్యక్రమంలో పాల్గొని పూజా కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. స్వాములు అయ్యప్ప మాల ధ్వరించి కఠినమైన దీక్షలో పూజా కార్యక్రమాలు నిర్వహిస్తూ తమ కార్యకలాపాలను కూడా విస్మరించకుండా నిర్వహిస్తూ కఠిన దీక్షలో ఉంటారని ఆ కఠిన దీక్షలో ఉండటానికి భక్తి ఏ ముఖ్య కారణమని ఆయన తెలిపారు ఇలాంటి కఠిన దీక్ష నిర్వహించడం వలన మనుషులలో మంచి అలవాట్లను అలవర్చుకోవడానికి అవకాశం ఉంటుందని అలాగే భక్తి భావాలు పెంపొందించడానికి ఆస్కారం ఉంటుందని తెలిపారు. సింగిల్ డిజిట్ కు పడిపోయిన వాతావరణం చలి ఎక్కువగా ఉంది కానీ ఈ యొక్క చలిని తట్టుకోని కూడా భక్తి భావంతో ఎంతో శ్రద్ధతో ఈ దీక్షలు నిర్వహిస్తున్న స్వాములందరికీ ఆ భగవంతుని కృప కటాక్షం తప్పకుండా లభిస్తుందని అలాగే మా యొక్క నియోజకవర్గ ప్రజలకు ఆ అయ్యప్ప స్వామి కృప కటాక్షం లభించాలని నియోజకవర్గ ప్రజలు అలాగే రాష్ట్ర ప్రజలు సుఖశాంతులతో జీవించాలని ఆయన ఈ సందర్భంగా ఆ భగవంతుని కోరుకున్నాడు.ఈ కార్యక్రమంలో రాజేంద్రనగర్ స్థానిక నాయకులు, అయ్యప్ప స్వాములు, వారి కుటుంబ సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## తెలంగాణ ఉద్యమకారుల హామీల అమలు చేయాలి

- **ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డికి ఉద్యమకారుల వినతి పత్రం**



**విశాల భారతి, అబ్దుల్లాపూర్ మెట్ :** ఉమ్మడి రంగారెడ్డి జిల్లా తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరుతూ స్థానిక శాసనసభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి కి ఉద్యమకారులు వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఉద్యమకారుల నేతలు మాట్లాడుతూ...తెలంగాణ రాష్ట్ర సాధన కోసం అమరవీరుల బలిదానాలు, ఉద్యమకారుల త్యాగాలు మరువలేనివని పేర్కొన్నారు. గత ప్రభుత్వ కాలంలో ఉద్యమకారులను విస్మరించారని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన 250 చదరపు గజాల ఇంటి స్థలం, పెన్షన్ వంటి హామీలను ప్రస్తుత ప్రభుత్వం తక్షణమే అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు. రాబోయే శాసనసభ సమావేశాల్లో ఉద్యమకారుల సమస్యలపై ప్రత్యేకంగా మాట్లాడాలని ఎమ్మెల్యేను కోరారు.ఈ కార్యక్రమంలో ఉమ్మడి రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు కొంతం యాదిరెడ్డి, TUF రాష్ట్ర ఉపాధ్యక్షులు జెనిగె విష్ణువర్ధన్, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ కారింగుల నరేందర్, ఇబ్రహీంపట్నం నియోజకవర్గ ఉద్యమకారుల ఫోరం అధ్యక్షులు నక్క జంగయ్య గౌడ్, పెద్ద అంబర్పేట్ మున్సిపల్ అధ్యక్షులు జోర్క రామ్ ముదిరాజ్ తో పాటు పెద్ద సంఖ్యలో తెలంగాణ ఉద్యమకారులు పాల్గొన్నారు.

## విద్యుత్ సమస్యకు చెక్



**కేశంపేట, విశాలభారతి:** కేశంపేట మండల పరిధిలోని నిర్ధవెల్లి గ్రామపంచాయతీ శ్యామ్ రావు తండాకు నూతన విద్యుత్ లైన్ పనులకు గ్రామ సర్పంచ్ భాస్కర్ గౌడ్ శనివారం శ్రీకారం చుట్టారు. గతంలో తండాకు కేవలం కేబుల్ ద్వారా అందిస్తుండడంతో విద్యుత్ సరఫరాకు పలుమార్లు అంతరాయం ఏర్పడేది. దీంతో గ్రామ సర్పంచ్ సమస్యను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లడంతో స్పందించిన ఎమ్మెల్యే శాశ్వత పరిష్కారానికి అవసరమైన రీ కండక్టింగ్ వైర్ ను వైర్ ను అందించేందుకు చర్యలు తీసుకున్నారు. దీంతో గ్రామ సర్పంచ్ శాశ్వత సమస్య పరిష్కారం కోసం పనులు ప్రారంభించారు. దీంతో సమస్య పరిష్కారానికి కృషిచేసిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, గ్రామ సర్పంచ్ భాస్కర్ గౌడ్ కు తండావాసులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో లైన్ మెన్ లక్ష్మయ్య, ఆపరేటర్ నరసింహ, యువకులు బోడ మల్లేష్. బద్దు నాయక్, శేఖర్, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

# సీతక్క పట్టుదల.. మేడారానికి కొత్త రూపం

**ములుగు జిల్లా, విశాలభారతి:** ములుగు జిల్లా మేడారంలో తెలంగాణ కుంభమేళా మేడారం సమ్మక్కసారలమ్మ జాతర ప్రాంగణం అద్భుతమైన రీతిలో పునర్నిర్మాణం అవుతోంది. ఆదివాసీల సంస్కృతిని, కొయ్య దొరల వారసత్వాన్ని భావితరాలకు అందించేలా ఈ ఆలయ ప్రాంగణాన్ని తీర్చిదిద్దుతున్నారు. స్వయంగా అడవి బిడ్డ అయిన సీతక్క మేడారాన్ని అభివృద్ధి చేయాలని పట్టుదలగా ప్రయత్నించి.. పనులు చేయిస్తున్నారు. దాదాపుగా ప్రతి రోజూ ఆమె పనుల గురించి ఆరా తీస్తున్నారు. వేగంగా పూర్తయ్యేలా జాగ్రత్తలు తీసుకుంటున్నారు.

**శరవేగంగా పనులు**

మేడారం పునర్నిర్మాణంలో దాదాపు 4,000 టన్నులకు పైగా కృష్ణశిల వినియోగిస్తున్నారు. గద్దెల ప్రాంగణాన్ని 271 చదరపు మీటర్ల విస్తీర్ణంలో 46 భారీ స్తంభాలతో నిర్మిస్తున్నారు. ముఖ్యంగా భక్తులు దర్శించుకునే గద్దె చుట్టూ 8 ప్రత్యేక స్తంభాలను ఏర్పాటు చేసి, గద్దెల మధ్యలో వెదురు ఆకృతులను ఆదివాసీ సంప్రదాయం ఉట్టిపడేలా నిర్మిస్తున్నారు. ఈ ప్రాంగణంలో సుమారు 7,000 శిల్పాలు కొయ్య తెగ సంస్కృతిని, వారి వంశావళిని ప్రతిబింబిస్తాయి. ప్రాకార గోడలపై కొయ్యల చరిత్రను తెలిపే చిహ్నాలు, శిల్పాలను చెక్కుతున్నారు. ప్రధాన ప్రవేశ ద్వారం వద్దనే సమ్మక్క వంశానికి చెందిన 59 శిల్పాలను ప్రతిష్టించారు. మొత్తం మీద ఈ 7,000 శిల్పాలు దాదాపు 750 కొయ్య వంశాల పేర్లను సూచిస్తూ, ఒక సజీవ ఆదివాసీ విజ్ఞాన కేంద్రంగా ఈ ప్రాంగణం మారుతోంది.

**ఆకర్షణీయంగా భారీ తోరణాలు**

ఆలయానికి శోభనిచ్చేలా వివిధ పరిమాణాల్లో భారీ తోరణాలను నిర్మిస్తున్నారు. ఇందులో 50 అడుగుల ఎత్తు ఉన్న ఒక ప్రధాన తోరణం, 40 అడుగుల ఎత్తు ఉన్న మూడు తోరణాలు, 30 అడుగుల ఎత్తు ఉన్న ఐదు తోరణాలు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తాయి. ఈ తోరణాలు భక్తులకు స్వాగతం పలకడమే కాకుండా, కాకతీయ ,ఆదివాసీ నిర్మాణ శైలుల కలయికను ప్రదర్శిస్తాయి.

**ప్రాచీనత దెబ్బతినకుండా అభివృద్ధి పనులు**

ఈ భారీ నిర్మాణాన్ని డాక్టర్ హరిప్రసాద్ నేతృత్వంలో 250 మంది నిపుణులైన శిల్పులు చెక్కుతున్నారు. ప్రముఖ పురావస్తు నిపుణులు ఈమని శివనాగిరెడ్డి, డాక్టర్ మోతీలాల్ పర్యవేక్షణలో ఈ పనులు జరుగుతున్నాయి. ఈ నిర్మాణ రూపకల్పనలో ,డాక్యుమెంటేషన్‌లో 15 మంది ఆర్కియాలజీ విద్యార్థులు క్రియాశీలకంగా పాల్గొని ప్రాచీనత దెబ్బతినకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నారు. అభివృద్ధి పేరుతో ప్రకృతిని విస్మరించకుండా, ప్రాంగణంలోని పాత చెట్లను అలాగే సంరక్షిస్తున్నారు. అదనంగా, 12 రకాల పవిత్ర అటవీ వృక్షాలు, దాదాపు 140 రకాల ఔషధ మొక్కలను నాటుతూ ఒక పవిత్ర వనాన్ని ఇక్కడ తీర్చిదిద్దుతున్నారు. ఇది భక్తులకు ఆధ్యాత్మిక అనుభూతిని అందించడమే కాకుండా, అడవి తల్లితో ఉన్న అనుబంధాన్ని గుర్తుచేస్తుంది ఈ పునర్నిర్మాణ పనులు పూర్తయితే, మేడారం కేవలం ఒక జాతర ప్రదేశంగానే కాకుండా, ప్రపంచంలోనే అతిపెద్ద 'ఆదివాసీ సాంస్కృతిక కేంద్రం'గా గుర్తింపు పొందుతుందని ప్రభుత్వం నమ్మకంగా ఉంది.



## ప్రభుత్వ ఆధ్వర్యంలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు



- **క్రిస్మస్ వేడుకలకు ఎమ్మెల్యే, సర్పంచ్,ఎమ్మార్వో హాజరు**
- **ఎమ్మెల్యే, సర్పంచ్,ఎమ్మార్వోలకు శాలువాలతో సత్కారం**

**అశ్వారావుపేట, విశాలభారతి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట నియోజకవర్గంలోని దమ్మపేట మండల కేంద్రంలో, దమ్మపేట మండల దైవజనుల కమిటీ ఆధ్వర్యంలో తెలంగాణ ప్రభుత్వం నిర్వహించిన క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమానికి అశ్వారావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే జారే ఆదినారాయణ, దమ్మపేట మండల మార్కెట్ కమిటీ సభ్యురాలు వాసం రాణి, దమ్మపేట గ్రామపంచాయతీ సర్పంచ్ పగడాల రమాదేవి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జారే ఆదినారాయణ బైబిల్ గ్రంథాన్ని తెరిచి మత్తయి 1:20-23 వచనాలను పఠించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, రెండు వేల సంవత్సరాల క్రితం యేసు క్రీస్తు ప్రభువు మానవాళి కోసం జన్మించారన్నది చరిత్రలో నిలిచిన సత్యమన్నారు. యేసు బోధనలు ప్రేమ, త్యాగం, క్షమాగుణాలకు ప్రతీకగా నిలుస్తాయని, సమాజంలో ఐక్యత, సౌభ్రాతృత్వం పెంపొందించేందుకు ఆయన సందేశాలు మార్గదర్శకంగా ఉంటాయని పేర్కొన్నారు.అనంతరం సర్పంచ్ పగడాల రమాదేవి మాట్లాడుతూ, దైవజనుల ప్రార్థన సహకారంతోనే తాను పంచాయతీ ఎన్నికల్లో విజయం సాధించగలిగానని, అదే విశ్వాసంతో ఈ రోజు సర్పంచ్‌గా బాధ్యతలు స్వీకరించగలిగానని తెలిపారు. ప్రజలు తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకునే విధంగా బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తిస్తానని ఆమె స్పష్టం చేశారు. కార్యక్రమం అనంతరం ఎమ్మెల్యే జారే ఆదినారాయణ, దమ్మపేట ఎమ్మార్వో, కార్యాలయ సిబ్బంది, ఇతర ప్రజాప్రతినిధులు సర్పంచ్ పగడాల రమాదేవిని, వార్డు సభ్యులను శాలువాలతో సత్కరించారు. ఈ వేడుకలో దైవజనులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## డ్రీమ్ డిఫెన్స్ అకాడమీ ప్రారంభోత్సవానికి ఆహ్వానం




- **హయత్ నగర్ ఇన్స్పెక్టర్ నాగరాజు గౌడ్**

**విశాలభారతి, అబ్దుల్లాపూర్ మెట్ :** హయత్ నగర్ పరిధిలోని లక్ష్మా రెడ్డి పాలెంలో నూతనంగా ఏర్పాటు చేసిన డ్రీమ్ డిఫెన్స్ అకాడమీ, ఫిట్‌నెస్ సెంటర్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి హాజరు కావాల్సిందిగా అకాడమీ నిర్వాహకులు హయత్ నగర్ పోలీస్ ఇన్స్పెక్టర్ నాగరాజు గౌడ్ ని మర్యాదపూర్వకంగా కలసి ఆహ్వానించారు.ఈ సందర్భంగా అకాడమీ నిర్వాహకులు మాట్లాడుతూ పోలీస్, ఆర్మీ వంటి రక్షణ శాఖల ఉద్యోగాలకు సిద్ధమవుతున్న యువతకు ఎటువంటి ఫీజు చెల్లించే అవసరం లేకుండా పూర్తిగా ఉచితంగా శిక్షణ అందించనున్నట్లు స్పష్టం చేశారు. యువతలోని ఆర్థిక పరిస్థితులను దృష్టిలో పెట్టుకుని, పూర్తిగా సేవాభావంతోనే ఈ అకాడమీని ఏర్పాటు చేశామని తెలిపారు. అనుభవజ్ఞులైన కోచ్ సాయి మిల్కా ఆధ్వర్యంలో రన్నింగ్ ఈవెంట్స్, ఎండ్యూరెన్స్ ట్రైనింగ్, అబ్స్టాకిల్ కోర్సులు, ఫిట్‌నెస్, మోటివేషన్ వంటి అంశాల్లో సమగ్ర శిక్షణ అందించనున్నట్లు పేర్కొన్నారు. ఈ అకాడమీ ద్వారా రాష్ట్రం, దేశానికి సేవ చేసే శక్తివంతమైన యువతను తీర్చిదిద్దడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని వివరించారు.ఈ సందర్భంగా హయత్ నగర్ ఇన్స్పెక్టర్ నాగరాజు గౌడ్ అకాడమీ నిర్వాహకులను అభినందిస్తూ, ఇలాంటి ఉచిత శిక్షణా కేంద్రాలు యువతకు గొప్ప అవకాశంగా మారతాయని అన్నారు. క్రమశిక్షణ, శారీరక దృఢత్వంతో యువతను సరైన దారిలో నడిపించే కార్యక్రమాలకు పోలీస్ శాఖ నుంచి సంపూర్ణ సహకారం ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమం ద్వారా స్థానిక యువతకు రక్షణ రంగాలలో ఉపాధి అవకాశాలు మరింత మెరుగుపడతాయని నిర్వాహకులు ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో అకాడమీ నిర్వాహకులు మూడవత్ సాయి, మాజీ కోఆప్షన్ మెంబర్ బాబు, హయత్ నగర్ డి ఐ సంతోష్, కైలాష్, సాయి, రాహుల్, సిద్ధు పాల్గొన్నారు.


## ఆర్యవైశ్యులు రాజకీయంగా చైతన్యవంతులు కావాలి

- **ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఉప్పల శ్రీనివాస్ గుప్తా**

**కోదాడ, విశాలాభారతి :** ఆర్యవైశ్యులు వ్యాపార రంగాల్లోనే కాకుండా రాజకీయంగా చైతన్యవంతులు కావాలని ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఉప్పల శ్రీనివాస్ గుప్తా తెలిపారు. శనివారం కోదాడ పట్టణంలో ఫెడరేషన్ సూర్యాపేట జిల్లా అధ్యక్షులుగా ఇటీవల నియామకమైన ఎర్ర శ్రీనివాస్ ఆహ్వానం మేరకు ఏర్పాటు చేసిన ఆత్మీయ సమావేశంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు తో కలిసి పాల్గొని మాట్లాడారు. ఆర్యవైశ్యుల అన్ని రంగాల్లో ముందుండి పేదలకు సామాజిక సేవా కార్యక్రమాలు చేపడుతూ ఇతరులకు ఆదర్శంగా నిలవాలన్నారు. తమ సంఘం ఆధ్వర్యంలో దేశంలోని 28 రాష్ట్రాలతో పాటు అనేక దేశాల్లో సేవా కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. ఆర్యవైశ్యులు సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా ఎదిగేందుకు అర్హులైన పేదలకు సంక్షేమ పథకాలు అందించేందుకు ఫెడరేషన్ నిత్యం పనిచేస్తుందన్నారు. వైశ్యుల సంక్షేమం కొరకు ఐవిఎఫ్ అండగా ఉంటుందన్నారు. ఈ సందర్భంగా ఎర్ర శ్రీనివాస్ దంపతులు వారి కుటుంబ సభ్యులతో కలిసి ఉప్పల శ్రీనివాస్ గుప్తాను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ సూర్యాపేట జిల్లా అధ్యక్షులు ఎర్ర శ్రీనివాస్, ఆర్యవైశ్య సంఘ నాయకులు పైడిమరి సత్తిబాబు, నారాయణరావు, వెంకటనారాయణ, ఓరుగంటి ప్రభాకర్, నీలా సత్యనారాయణ, ఇమ్మడి రమేష్, రాయపూడి వెంకటనారాయణ, వెంపటి మధు, ఓరుగంటి కిట్టు, కుక్కడపు బాబు, యాద సుధాకర్, అశోక్,పందిరి సత్యనారాయణ, చల్లా ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.



## కీసర సర్కిల్ డిప్యూటీ కమిషనర్‌గా ఏ వసంత



**కీసర,విశాల భారతి :** గ్రేటర్ హైదరాబాద్ కమిషనర్ ఆదేశాల మేరకు హైదరాబాద్ నగరంలో పలువురు శనివారం డిప్యూటీ కమిషనర్లు గా బాధ్యతలు చేపట్టారు.కీసర సర్కిల్ డిప్యూటీ కమిషనర్ గా బాధ్యతలు చేపట్టిన ఏ వసంత.ఇటీవల గ్రేటర్ హైదరాబాద్ లో విలీనం అయినా కీసరను డివిజన్ వన్ గా ప్రకటిస్తూ కీసరతో పాటు మరో నాలుగు డివిజన్లు దమ్మాయిగూడ,జవహర్ నగర్,శామీర్ పెట్,చంద్రపురి కాలనీలను కలుపుతూ కీసర సర్కిల్ గా ప్రకటించిన అధికారులు.కీసర సర్కిల్ డిప్యూటీ కమిషనర్ గా బాధ్యతలు చేపట్టిన ఏ వసంతను పలువురు మాజీ ప్రజాప్రతినిధులు నాయకు మాధురి వెంకటేష్ ముదిరాజ్,రమేష్ గుప్తా,సత్తి రెడ్డి,శంకర్ గౌడ్,లక్ష్మణ్ శర్మలు కలిసి శాలువ కప్పి సత్కరించారు.ఈ కార్యక్రమంలో ఇందిరమ్మ కమిటీ సభ్యులు వివిధ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మహంకాళి జిల్లా ఉపాధ్యక్షుడిగా కందాడి నాగేశ్వర్ రెడ్డి



**సికింద్రాబాద్, విశాలాభారతి:** సికింద్రాబాద్ మహంకాళి జిల్లా ఉపాధ్యక్షుడిగా సీతాఫల్మండికి చెందిన కందాడి నాగేశ్వరెడ్డి నియమితులయ్యారు. తనను నియమించినందుకు సికింద్రాబాద్ పార్లమెంటు సభ్యులు కేంద్ర మంత్రి గంగాపురం కిషన్ రెడ్డి కి,తెలంగాణ బిజెపి రాష్ట్ర అధ్యక్షులు రామచంద్ర రావు కి, జాతీయ ఓబీసీ మోర్చా అధ్యక్షులు రాజ్య సభ సభ్యులు డాక్టర్ కె లక్ష్మణ్ కి, రాష్ట్ర ఉపాధ్యక్షురాలు బండ కార్తీక చంద్రా రెడ్డి కి, సికింద్రాబాద్ మహంకాళి జిల్లా అధ్యక్షులు గుండగొని భరత్ గౌడ్ కి, సికింద్రాబాద్ మహంకాళి జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల సారంగపాణి కి, స్టేట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ రవి ప్రసాద్ గౌడ్ కి,సికింద్రాబాద్ మహంకాళి జిల్లా ఇన్చార్జి నందనం దివాకర్ కి కృతజ్ఞతలు తెలిపారు.

## సత్య సూపర్ మార్కెట్ ప్రారంభం

**ప్రారంభోత్సవంలో పాల్గొన్న కార్పొరేటర్లు కళ్లెం నవజీవన్ రెడ్డి, మొద్దు లచ్చి రెడ్డి**




**విశాల భారతి, అబ్దుల్లాపూర్ మెట్ :** హయత్ నగర్ పరిధిలోని ఇన్ఫర్మేషన్ కాలనిలో నూతనంగా ఏర్పాటు చేసిన సత్య సూపర్ మార్కెట్ ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో హయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి, బి.ఎన్. రెడ్డి డివిజన్ కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొని రిబ్బన్ కట్ చేసి సూపర్ మార్కెట్‌ను ప్రారంభించారు.ఈ సందర్భంగా కార్పొరేటర్లు కళ్లెం నవజీవన్ రెడ్డి, మొద్దు లచ్చి రెడ్డి మాట్లాడుతూ ఇన్ఫర్మేషన్ కాలనిలో నూతనంగా ప్రారంభమైన సత్య సూపర్ మార్కెట్ ద్వారా స్థానిక ప్రజలకు నాణ్యమైన సరుకులు సరసమైన ధరలకే అందుబాటులోకి రావడం అభినందనీయమన్నారు. ఇలాంటి వ్యాపార సంస్థలు కాలనీ అభివృద్ధికి తోడ్పడటంతో పాటు, స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడంలో కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. సూపర్ మార్కెట్ నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, కాలనీవాసులు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యులు బండారి భాస్కర్, బీజేపీ డివిజన్ అధ్యక్షులు గంగాని శ్రీనివాస్, బీజేపీ జిల్లా ఎస్సీ మోర్చా ప్రధాన కార్యదర్శి పారంద మహేష్, కాలనీవాసులు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## క్రీడలతోనే మానసిక ప్రశాంతత

**మాజీ సర్పంచ్ ఇందిర అశోక్**



**మర్పల్లి, విశాలభారతి:** క్రీడలతో మానసిక ప్రశాంతత లభిస్తుందని పట్లూర్ మాజీ సర్పంచ్ ఇందిరా అశోక్ అన్నారు వికారాబాద్ జిల్లా మర్పల్లి మండల పరిధిలోని పట్లూర్ గ్రామంలో శనివారం గ్రామ సర్పంచ్ పరుశురాం, ఉప సర్పంచ్ షకీల్ తో కలిసి గ్రామస్థాయి క్రికెట్ పోటీలు ప్రారంభించారు. ఈ క్రికెట్ టోర్నమెంట్ బీఆర్ఎస్ పార్టీ మర్పల్లి మండల అధ్యక్షులు రావులపల్లి సర్పంచ్ శ్రీకాంత్ రెడ్డి సహకారంతో నిర్వహించడం జరుగుతుందని పోటీలు రెండు రోజులు జరుగుతాయని ఆదివారం నాడు ఫైనల్ మ్యాచ్ జరుగుతుందని అన్నారు మొదటి బహుమతిగా 10000 రూపాయలు కప్పు రెండవ బహుమతిగా 5000 రూపాయలు కప్పు ఇవ్వడం జరుగుతుందని బెస్ట్ ప్లేయర్ అవార్డ్స్ అందిస్తామని అన్నారు. గెలుపొందిన జట్లకు బహుమతులు ఇవ్వడానికి ముఖ్య అతిథులుగా బి ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షులు రావులపల్లి సర్పంచ్ శ్రీకాంత్ రెడ్డి మాజీ జెడ్పిటిసి మధుకర్, పట్లూర్ సర్పంచ్ పరశురాం, ఇతర నాయకులు హాజరై విజేతలకు బహుమతులు అందజేస్తారన్నారు గ్రామీణ ప్రాంతంలో మంచి నైపుణ్యమున్న క్రీడాకారులు ఉన్నారని వారికి సరైన ప్రోత్సాహం లేక పై స్థాయిలో ఆడ లేక పోతున్నారని గ్రామాల్లో ఇటువంటి టోర్నమెంటు నిర్వహించడం వల్ల క్రీడాకారుల నైపుణ్యం బయటికి వస్తుందని గ్రామీణ ప్రాంతాలలో ఇటువంటి టోర్నమెంట్లు నిర్వహిస్తే మరింత మంది క్రీడాకారులు వెలుగులోకి వస్తారని అన్నారు యువకుల విజ్ఞప్తి మేరకు పట్లూర్ గ్రామంలో క్రికెట్ టోర్నమెంట్ ఏర్పాటు చేసి క్రీడాకారులను ప్రోత్సహిస్తున్న శ్రీకాంత్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల మైనార్టీ అధ్యక్షుడు షఫీ, మండల సోషల్ మీడియా కన్వీనర్ వికాస్,మాజీ ఎంపిటిసి రవి,నాయకులు బాలేష్ రాజు రమేష్ వార్డ్ మెంబర్ జాన్, నర్సింలు, గోపాల్, తదితరులు పాల్గొన్నారు.

## ఇటుకల వ్యాపారుల ఆర్థిక సాయం



**అశ్వాపురం, విశాల భారతి :** మొండికుంట గ్రామానికి చెందిన సీనియర్ పాత్రికేయులు జిల్లేపల్లి గోవర్ధన చారి మృతి బాధాకరమని ఇటుకల వ్యాపారుల యూనియన్ అధ్యక్షుడు మర్రి మల్లారెడ్డి అన్నారు. శనివారం చారి స్వగృహానికి వెళ్లి ఆయన మృతి పట్ల వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేయడంతో పాటు ఖర్చులు నిమిత్తం రూ.20 వేల ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో ఆకిటి రవీందర్ రెడ్డి, ఆకిటి హనుమంతరెడ్డి,గుర్రం రవి తదితరులు పాల్గొన్నారు.


ఒకప్పుడు పెట్టుబడిదారులకు మాత్రమే అనుకూలంగా ఉన్న రియల్ ఎస్టేట్ రంగం ఇప్పుడు సామాన్య మధ్యతరగతి ఆశలకూ, కార్పొరేట్ వ్యూహాలకూ కేంద్రబిందువుగా మారింది. ఇల్లు కొనే ఆలోచన నుంచి కార్యాలయం విస్తరించడం వరకు ప్రతి దశలోనూ స్థిరాస్తి రంగం కీలక పాత్ర పోషిస్తోంది. 2025లో ఆర్థిక స్థిరత్వం, వడ్డీ రేట్లలో తగ్గుదల, మౌలిక వసతుల అభివృద్ధితో రియల్ ఎస్టేట్ రంగం కొత్త ఊపందుకుంది. ఈ ఉత్సాహం 2026లో మరింత వేగం అందుకునే సూచనలు స్పష్టంగా కనిపిస్తున్నట్లుగా కొలియర్ రియల్ ఎస్టేట్ నివేదికలో పేర్కొంది.

- విశాలభారతి, హైదరాబాద్



### ప్రత్యామ్నాయ స్థిరాస్తి విభాగాలు

* డేటా సెంటర్ల సామర్థ్యం వేగంగా పెరుగుదల
* డిజిటలైజేషన్, కృత్రిమ మేధ ప్రభావం
* సీనియర్ లివింగ్ ప్రాజెక్టులకు పెరుగుతున్న ఆదరణ
* టైర్–2 నగరాలు, ఆధ్యాత్మిక కేంద్రాల్లో విస్తరణ
* కో-లివింగ్ రంగం క్రమంగా సంస్థాగత రూపంలోకి మార్పు



# స్థిరాస్తి రంగానికి కొత్త ఊపిరి

## 2025లో స్థిరంగా సాగిన మార్కెట్

## వృద్ధి రేటుపై గంపెడాశలతో కొత్త ఏడాదికి స్వాగతం

### భారత రియల్ ఎస్టేట్ మార్కెట్‌పై కొలియర్ నివేదిక

రియల్ ఎస్టేట్ రంగం 2025లో స్థిరమైన వృద్ధితో కొత్త దిశగా సాగుతోంది. దేశ ఆర్థిక వ్యవస్థ బలపడటం, వినియోగ ఖర్చులు పెరగడం, ప్రభుత్వ విధానాల్లో అనుకూలత, పెట్టుబడిదారుల విశ్వాసం పెరగడం ఈ రంగానికి ప్రధాన బలంగా మారాయి. ప్రపంచ వ్యాప్తంగా వాణిజ్య ఉద్రిక్తతలు, సరఫరా గొలుసు అంతరాయాలు ఉన్నప్పటికీ, దేశంలో ద్రవ్యోల్బణ ఒత్తిడి తగ్గడం, రుణ వడ్డీ రేట్లలో కోతలు, క్రెడిట్ లభ్యత మెరుగుపడటం వల్ల వినియోగదారుల భావన బలపడింది. దీని ప్రభావం గృహ, వాణిజ్య, పారిశ్రామిక ఆస్తి రంగాలన్నింటిపైనా స్పష్టంగా కనిపిస్తోంది.

**ఆఫీస్ మార్కెట్‌లో రికార్డు డిమాండ్**

2025లో ఆఫీస్ స్పేస్ మార్కెట్ దేశవ్యాప్తంగా ఉత్సాహంగా కొనసాగింది. తొలి తొమ్మిది నెలల్లోనే ఐదు కోట్ల చదరపు అడుగులకుపైగా లీజింగ్ నమోదై, గత ఏడాదితో పోలిస్తే గణనీయమైన వృద్ధిని చూపింది. ముఖ్యంగా గ్లోబల్ కెపబిలిటీ సెంటర్లు (జీసీసీలు) ఈ లీజింగ్‌లో కీలక పాత్ర పోషించాయి. మొత్తం డిమాండ్‌లో దాదాపు 40 శాతం వాటాను వీటే సాధించాయి. ఐటీ రంగంతో పాటు బ్యాంకింగ్, ఆర్థిక సేవలు, బీమా, ఇంజినీరింగ్, తయారీ రంగాల సంస్థలు కార్యాలయ విస్తరణకు ముందుకొస్తున్నాయి. ఉద్యోగులకు అనుకూలమైన వాతావరణం, ఆధునిక సదుపాయాలు, పచ్చ భవన ప్రమాణాలు ఉన్న ప్రీమియం కార్యాలయాలకే కంపెనీలు ప్రాధాన్యం ఇస్తున్నాయి. 2025 ముగిసే నాటికి మొత్తం లీజింగ్ డిమాండ్ ఏడు కోట్ల చదరపు అడుగులకు చేరుతుందని నిపుణుల అంచనా.

**2026లోనూ ఆఫీస్ సెగ్మెంట్‌లో ఊపు**

రాబోయే 2026లో ఆఫీస్ మార్కెట్ మరింత విస్తరించనుంది. హైబ్రిడ్ వర్క్ విధానాలు, 'కోర్ + ఫ్లెక్స్' మోడల్ వాడకం పెరగడం వలన ఫ్లెక్సిబుల్ వర్క్‌స్పేస్‌లకు డిమాండ్ గణనీయంగా పెరుగుతుంది. మొత్తం లీజింగ్‌లో దాదాపు 20 శాతం ఫ్లెక్స్ స్పేస్‌లే ఉండే అవకాశం ఉంది. టియర్-1 నగరాలతో పాటు టియర్-2, టియర్-3 నగరాల్లోనూ కార్యాలయ అవసరాలు పెరుగుతాయి. తక్కువ ఖర్చులు, నైపుణ్య కలిగిన మానవ వనరుల లభ్యత, మౌలిక సదుపాయాల అభివృద్ధి ఈ నగరాలకు ప్రధాన ఆకర్షణగా మారుతున్నాయి.

**గృహ విక్రయాలు స్థిరంగా...**

నివాస రంగం కూడా 2025లో స్థిరమైన పనితీరును కనబరిచింది. వడ్డీ రేట్లు తగ్గడం, సగటు ఆదాయ స్థాయిలు పెరగడం, రవాణా సదుపాయాలు మెరుగుపడటం వలన గృహ కొనుగోలుదారుల్లో విశ్వాసం పెరిగింది. ఈ ఏడాది దేశవ్యాప్తంగా మూడు నుంచి నాలుగు లక్షల ఇళ్ల విక్రయాలు జరిగే అవకాశం ఉందని అంచనా. ప్రత్యేకంగా కార్యాలయ కేంద్రాలకు సమీపంలోని ఉపనగర ప్రాంతాల్లో డిమాండ్ ఎక్కువగా కనిపిస్తోంది. గేటెడ్ కమ్యూనిటీలు, విల్లాలు, ప్లాటెడ్ డెవలప్‌మెంట్స్‌పై కొనుగోలుదారుల ఆసక్తి పెరుగుతోంది.

**లైఫ్‌స్టైల్, గ్రీన్ హౌజింగ్‌కు పెరుగుతున్న ప్రాధాన్యత**

2026లో గృహ కొనుగోలుదారుల అభిరుచులు మరింత మారనున్నాయి. విశాలమైన ఇళ్లు, ఆరోగ్యానికి అనుకూలమైన వాతావరణం, ఓపెన్ స్పేస్‌లు, ఆధునిక సదుపాయాలతో కూడిన నివాసాలకే డిమాండ్ ఎక్కువగా ఉండనుంది. పచ్చ సాంకేతికతలతో నిర్మించిన ఇళ్లు, విద్యుత్ ఆదా చేసే పరికరాలు, నీటి సంరక్షణ వ్యవస్థలు ఉన్న ప్రాజెక్టులకు ప్రాధాన్యం పెరుగుతోంది. ప్రముఖ డెవలపర్లు టైర్-2, టైర్-3 నగరాల్లోకి అడుగుపెట్టడంతో అక్కడి ఆస్తి ధరలు కూడా క్రమంగా పెరిగే సూచనలు ఉన్నాయి.

**వేర్‌హౌజింగ్ రంగంలో వేగవంతమైన వృద్ధి**

పారిశ్రామిక మరియు వేర్‌హౌసింగ్ రంగం 2025లో బలమైన వృద్ధిని నమోదు చేసింది. తొలి తొమ్మిది నెలల్లోనే 2.65 కోట్ల చదరపు అడుగుల డిమాండ్ నమోదైంది. లాజిస్టిక్స్, ఈకామర్స్, ఆటోమొబైల్ రంగాల సంస్థలు ఈ వృద్ధికి ప్రధాన కారణంగా నిలిచాయి. 2026లో ఈ రంగం సంవత్సరానికి మూడు నుంచి నాలుగు కోట్ల చదరపు అడుగుల డిమాండ్‌ను నమోదు చేసే అవకాశం ఉంది. ఎక్స్‌ప్రెస్‌వేలు, ఫ్రైట్ కారిడార్లు, మల్టీ మోడల్ లాజిస్టిక్స్ పార్కుల అభివృద్ధి ఈ రంగానికి మరింత బలాన్నివ్వనున్నాయి.

**డేటా సెంటర్లు, సీనియర్ లివింగ్‌కు ఆదరణ...**

డేటా సెంటర్లు, సీనియర్ లివింగ్, కోలివింగ్ వంటి ప్రత్యామ్నాయ స్థిరాస్తి విభాగాలు వేగంగా విస్తరిస్తున్నాయి. డిజిటలైజేషన్, కృత్రిమ మేధ, ఇంటర్నెట్ వినియోగం పెరగడం వలన డేటా సెంటర్ల అవసరం గణనీయంగా పెరిగింది. రాబోయే సంవత్సరాల్లో వీటి సామర్థ్యం మరింత పెరగనుంది. అదేవిధంగా, వృద్ధుల కోసం రూపొందించిన నివాస ప్రాజెక్టులు టైర్-2 నగరాలు, ఆధ్యాత్మిక కేంద్రాల్లో వేగంగా విస్తరిస్తున్నాయి. దేశీయులతో పాటు విదేశాల్లో నివసించే భారతీయుల నుంచి కూడా ఈ విభాగానికి మంచి ఆదరణ లభిస్తోంది.

**పెట్టుబడులు నిలకడగా.. భవిష్యత్తుపై ఆశతో...**

2025లో రియల్ ఎస్టేట్ రంగంలో సంస్థాగత పెట్టుబడులు సుమారు ఆరు బిలియన్ డాలర్లకు చేరే అవకాశం ఉంది. 2026లో ఇవి ఆరు నుంచి ఏడు బిలియన్ డాలర్లకు పెరిగే సూచనలు కనిపిస్తున్నాయి. కార్యాలయాలు, నివాసాలు, వేర్‌హౌసింగ్‌తో పాటు మిక్స్‌డ్‌యూజ్ ప్రాజెక్టులపై పెట్టుబడిదారులు దృష్టి పెడుతున్నారు. మొత్తంగా చూస్తే, భారత రియల్ ఎస్టేట్ రంగం 2025లో స్థిరత్వాన్ని చూపగా, 2026లో మరింత విస్తృత వృద్ధికి సిద్ధమవుతోంది. మౌలిక సదుపాయాల అభివృద్ధి, గ్రీన్ టెక్నాలజీ, సంస్థాగతీకరణతో ఈ రంగం దేశ ఆర్థిక వ్యవస్థలో కీలక పాత్ర పోషించనుంది.

### రియల్ ఎస్టేట్ రంగం ఓవరాల్ హైలైట్స్ (2025–26)

**మొత్తం రంగం**

* 2025లో భారత రియల్ ఎస్టేట్ రంగం స్థిరమైన వృద్ధి బాట
* ఆర్థిక వృద్ధి, వినియోగ ఖర్చుల పెరుగుదల ప్రధాన బలాలు
* వడ్డీ రేట్ల తగ్గుదలతో కొనుగోలుదారుల నమ్మకం పెరుగుదల
* 2026లో మరింత విస్తరణకు అనుకూల వాతావరణం

**ఆఫీస్ మార్కెట్**

* 2025 తొలి 9 నెలల్లోనే 5 కోట్ల చదరపు అడుగుల లీజింగ్
* గత ఏడాదితో పోలిస్తే సుమారు 8% వృద్ధి
* గ్లోబల్ కెపబిలిటీ సెంటర్ల వాటా 40%
* ఐటీతో పాటు బ్యాంకింగ్, బీమా, ఇంజినీరింగ్ రంగాల నుంచి డిమాండ్
* మొత్తం లీజింగ్ 7 కోట్ల చదరపు అడుగుల అంచనా
* అద్దెలు 5–10% వరకు పెరిగే అవకాశం
* 2026లో ఏటా 7–7.5 కోట్ల చదరపు అడుగుల డిమాండ్ స్థిరీకరణ
* ఫ్లెక్సిబుల్ వర్క్‌స్పేస్‌లు
* హైబ్రిడ్ వర్క్ విధానాల ప్రభావంతో డిమాండ్ పెరుగుదల
* 2026లో మొత్తం లీజింగ్‌లో 20% ఫ్లెక్స్ స్పేస్‌లే
* 'కోర్ + ఫ్లెక్స్' మోడల్‌కు సంస్థల మొగ్గు
* టైర్–2, టైర్–3 నగరాల్లో వేగంగా విస్తరణ

**నివాస (హౌసింగ్) రంగం**

* 2025లో దేశవ్యాప్తంగా 3–4 లక్షల ఇళ్ల విక్రయాల అంచనా
* వడ్డీ రేట్ల తగ్గుదల గృహ కొనుగోళ్లకు ఊతం
* నగర,  శివారు పరిసర ప్రాంతాల్లో డిమాండ్ పెరుగుదల
* గేటెడ్ కమ్యూనిటీలు, విల్లాలకు అధిక ఆదరణ
* ఆఫీస్ హబ్‌ల సమీప ప్రాంతాలపై కొనుగోలుదారుల దృష్టి
* విశాలమైన ఇళ్లు, ఓపెన్ స్పేస్‌లకు పెరుగుతున్న ప్రాధాన్యం
* గ్రీన్ టెక్నాలజీతో నిర్మించిన ఇళ్లకు డిమాండ్
* విద్యుత్, నీటి ఆదా చేసే సదుపాయాలపై ఆసక్తి
* టైర్–2, టైర్–3 నగరాల్లో ధరలు 10–15% పెరిగే అవకాశం.





# నటిస్తున్నానంతే.. భయపడకు

శారీరకంగా ఎన్ని రకాల సమస్యలు ఉన్నా అనుకున్న సమయానికి షూటింగులకు హాజరు కావాల్సిన పరిస్థితి సినిమా వాళ్లది. ముఖ్యంగా ఈ విషయంలో కథానాయికలు బాగా ఇబ్బందులు ఎదుర్కొంటూ ఉంటారు. తాజాగా ఓ బిడ్డకు జన్మనిచ్చిన బాలీవుడ్ భామ కియారా ఆద్వానీ ఈ విషయంపై ఆసక్తికరంగా మాట్లాడారు. 'నాకు ప్రెగ్నెన్సీ ఎప్పుడు ఖరారైంది? షూటింగులను ఎలా మేనేజ్ చేశాను? అనే విషయాలపై చాలామందికి పలు అనుమానాలున్నాయి. వారందరికీ క్లారిటీ ఇవ్వాలనుకుంటున్నా. గర్భం దాల్చిన ఏడో నెల వరకూ నేను నటిస్తూనే ఉన్నా. ఈ విషయం నా దర్శక, నిర్మాతలకు మాత్రమే తెలుసు. షాట్ ముగియగానే కారవాన్‌లోకి వెళ్లి, కడుపులో ఉన్న నా బిడ్డతో మాట్లాడేదాన్ని. 'కేవలం నటిస్తున్నానంతే.. భయపడకు' అంటూ నా బిడ్డకు భరోసా ఇచ్చేదాన్ని. 'వార్2'లో బికినీ సీన్‌పై కూడా చాలా వార్తలొచ్చాయి. ఆ టైమ్‌లో నేను ప్రెగ్నెంట్ కాబట్టి, ఏఐ ద్వారా ఆ సీన్స్ మేనేజ్ చేశారని చాలా మంది రాశారు. అందులో ఏ మాత్రం నిజం లేదు.

Published by Rajini Pagilla on behalf of Keerthi Media House, Editor : Gaddam Shyam. RNI No - APTEL/2010/32877.